తెలుగు వ్యాకరణము

హైస్కూలు, కాలేజి విద్యార్థుల ఉపయుక్తం

712
MU
MU
894.8215
T043

తెలుగు వ్యాకరణము

(హైస్కూలు, కాలేజీ విద్యార్థుల ఉపయోగార్థము)

రచన

తర్కాచార్య, భాషాప్రవీణ

శ్రీ కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి

M.A , Ph D ,

శ్రీ శైలజ పబ్లికేషన్స్

ఏలూరు రోడ్డు,

విజయవాడ - 2.

హక్కులు
ప్రకాశకులవి

H. C. G. Sc.
C. Acc No 798739
B L. Acc No 6419
Class No 494.8135
Book No 7977
Pl

5వ ముద్రణ — 1993

6.7732 494 8275

వెల: రు. 10-00

70043

టైప్ సెట్టింగ్
అలకానంద,
దుర్గా అగ్రహారం,
విజయవాడ

ముందుమాట

వ్యాకరణము-సంధులు, సమాసములు, ఛందస్సు, అలంకారములు-అను నాలుగింటి రూపములో చెప్పబడుచున్నది ఇందు సంధులు - సమాసములు మాత్రమే వ్యాకరణ గ్రంధములందును, ఛందస్సు ప్రత్యేక గ్రంధములందును విపులముగా చెప్పబడినవి అయినను, నేను లోకసరణి ననుసరించి ఆ నాలుగింటిని దీనిలో చెప్పియున్నాను ఒక్కొక్క విషయమెంతో విపులముగా నున్నను విద్యార్థులకు అంత వైపుల్య మనవసరమని తలచి, వారికెంతవరకు అవసరమో అంతవరకే దీనిలో వివరించుట జరిగినది

నేను నాలుగుదశల (40 ఏళ్ళ) అనుభవములో గడించిన విజ్ఞానమును క్రోడీకరించి యిందు పొందువరచి యుంటిని దీనివలన విద్యార్థులెంత లాభమందిన నేనంత సంతోషింతును విద్యార్థులు దీనిని జదివి కృతార్థులగుదురు గాక!

ఇట్లు,

విజయవాడ — విద్యార్థి హితైషి

24-4-1993 — డా కంభంపాటి రామగోపాల కృష్ణమూర్తి

తెలుగు వ్యాకరణము

సంజ్ఞలు - సంకేతములు

1 అచ్చులు స్వరములు, ప్రాణములు ''అ'' మొదలు ''ఔ'' వరకు

2 హల్లులు - వ్యంజనములు, ప్రాణులు 'క' మొదలు 'హ' వరకు

3 అంతస్థములు - 'య, ర, ల, వ' లు

4 ఊష్మములు శ, ష, స, హ, లు

5 స్పర్శములు 'క' మొదలు 'మ' వరకు ఉన్న హల్లులు

6 హ్రస్వములు - అ, ఇ, ఉ, ఋ, ఌ ఎ, ఒ, లు

7 దీర్ఘములు ఆ, ఈ, ఊ, ౠ, ౡ, ఏ, ఓ, - లు

8 వక్రములు ఎ, ఏ, ఒ, ఔ, లు

9 వక్రతమములు ఐ, ఔ, లు

10 పరుషములు - క చ ట త ప లు

11 సరళములు గ జ డ ద బ లు

12 ద్రుతము అవసరము లేనిచో మరగిపోవునది 'న' కారము (న్)

13 వర్గయుక్కులు ఖ, ఘ, ఛ, ఝ, ర, ఢ, థ, ధ, ఫ, భ, లు

14 అనునాసికములు ముక్కుతోకూడ పలుకబడునవి ఙ, ఞ, ణ, న, మ, లు

15 ఉభయాక్షరములు ఁ, ం,

16 ద్రుత ప్రకృతికము నకారము చివరకల పదము నిన్, నున్,

చేతన్, తోడన్, తోన్, కొఱకున్, కంటెన్, వలనన్, కిన్, కున్, లోన్, అందున్, నన్ మున్నగునవి

17 కళలు ద్రుత ప్రకృతికములు కానివి చివర నకారము లేనివి డు, ము, వు, లు, కూర్చి, కై, పట్టి, యొక్క

18 సంధి పూర్వపరస్వరంబులకు పరస్వరం బేకాదేశంబగుట

19 గుణము అ, ఏ, ఓ, లు

20 వృద్ధి ఆ, ఐ, ఔ, లు

21 ఆగమము క్రొత్త అక్షరము మిత్రునివలె వచ్చి చేరుట

22 ఆదేశము ఉన్న అక్షరమును కొట్టివేసి క్రొత్త అక్షరము శత్రువువలె చేరుట

23 విభాష, వికల్పము, వైకల్పికము సూత్రములో చెప్పబడిన వ్యాకరణ కార్యము వచ్చిన వచ్చుట, లేదా రాకుండుట

24 బహుళము నిత్యముగా ప్రవర్తించుట, నిత్యముగా ప్రవర్తింపకపోవుట, వికల్పము, వికృతరూపము వచ్చుట

25 మహత్తులు తిర్యగ్జడములు, స్త్రీ వాచకములును కానివి తిర్యక్కులు పశుపక్ష్యాదులు, జడములు ప్రాణములేనివి స్థావరములు

26 మహతీవాచకములు స్త్రీలను తెల్పునవి

27 అమహత్తులు తిర్యగ్జడములు

28 ఆత్మనేపదము క్రియాఫలము కర్తను పొందునది (వాడు వండుకొనెను)

29 పరస్మైపదము క్రియాఫలము ఇతరులను పొందునది (వాడు వండెను)

30 కర్తరి ప్రయోగము కర్త ప్రధమా విభక్తిలో నుండునది (Active Voice)

31 కర్మణి ప్రయోగము = కర్మ ప్రధమా విభక్తిలో నుండునది

(Passive Voice)

32 శబ్దపల్లవములు = ధాతువులకు ధాతువులు కాని, నామవాచకములు కాని అనుప్రయుక్తములై సమానమైన, లేక విరుద్ధమైన అర్థమిచ్చునవి ఉదా ఆకలి + కొను - ఆ కొను, పుచ్చు + తెంచు = పుత్తెంచు

33 అవ్యయము - లింగ, విభక్తి, వచనములు లేనిది + ఎప్పుడును మారనిది ఉదా ఎప్పుడు, ఎక్కడ, ఎల్ల, ఉండి, మొ

34 ఆమ్రేడితము - ద్విరుక్తము యొక్క పరరూపము
కడ = కడ లో రెండవదైన కడ

అర్థకములు

అసమాపక క్రియలు

1 క్త్వార్థకము వచ్చు + ఇ - వచ్చి, చేసి, వెళ్ళి, మొ

2 వ్యతిరేకక్త్వార్థకము చేయు + అక - చేయక, రాక, వెళ్ళక, మొ

3 శత్రర్థకము చేయు + చున్ చేయుచున్,
(వర్తమానార్థకము)

4 అనంతర్యార్థకము చేయు + డున్ - చేయుడున్ - చేసిన తరువాత

5 చేదర్థకము - చేయు + నన్ చేసినన్ (చేసినచో)

6 తుమున్నర్థకము చేయు + అన్ - చేయన్ చేయుట కొరకు

7 కృదంతము సమాపక క్రియా ప్రత్యయములు కాక ధాతువులకు చేరు ప్రత్యయము కృత్తు అది అంతమున కలది

8 'భావార్థకము చేరు + ట చేరుట (చేరిక, చేత, వ్రాత, మాపు, కలుగు, చదువు మున్నగునవియు ఈ అర్థము నిచ్చునవే)

9 వ్యతిరేక భావార్థకము చేరు + అమి చేరమి (చేరకపోవుట) తెలియమి, రామి, పోమి, నేరమి మొ

10 తద్ధితలు నామవాచకములు, విశేషణములు మున్నగు వాటికి (ప్రాతిపదికలకు) చేరునవి

11 భావార్థకము పెద్ద + తనము పెద్దతనము, పెత్తనము, పెద్దరికము, చిన్నతనము మొ

12 మతుబర్థకము జాల + అరి - జాలరి (వల కలవాడు) నేర్పరి, చదువరి, తెరువరి, వెరువరి, మొ

13 వ్యతిరేక మతుబర్థకము ముక్కు + ఇడి ముక్కిడి ముక్కులేనివాడు, వేరవిడి మొ

14 అపత్యార్థకము కొడుకు, కూతురు అను నర్థ మిచ్చునవి దాశరథి, జానకి, పార్వతి మొ

15 గోత్రార్థకము మనుమడు, మనుమరాలు, వంశములోని వాడు అనునర్థమిచ్చునవి భార్గవుడు రాఘవుడు, కౌరవులు

16 దఘ్నార్థకము దఘ్నార్థంబున ' బంటి, కొలదు ' లగు మోకాలి బంటి, కుత్తుక కొలది

17 మానార్థకము మానార్థకంబున కేకత్వంబునందెడు వర్ణకంబగు దోసెడు, పిడికెడు, జేనెడు మొ

క్రియాజన్య విశేషణములు - లేక - ధాతుజ విశేషణములు

1 భూతకాలిక క్రియాజన్య విశేషణము వచ్చు + ఇన వచ్చినవాడు
చేసిన, తెలిసిన, చదివిన మొ

2 వర్తమానకాలిక క్రియాజన్య విశేషణము వచ్చుచున్ +
ఉన్న - వచ్చుచున్న, చదువుచున్న, వ్రాయుచున్న మొ

3 భవిష్యత్కాలిక క్రియాజన్య విశేషణము రాన్ + కల
రాగల వాడు, చదువగల మొ

4 తద్ధర్మకాలిక క్రియాజన్య విశేషణము వచ్చు + ఎడు
వచ్చెడు
వచ్చు + ఎడి వచ్చెడివాడు
(ఎడి ఎడులు రాని రూపము) వచ్చువాడు, పోవువాడు మొ

5 వ్యతిరేకార్థక క్రియాజన్య విశేషణము - వచ్చు + అని
రాని, చదువని, తెలియని మొ

సంస్కృత సంధులు

సవర్ణదీర్ఘ సంధి

సమమైన వర్ణములలో దీర్ఘమువచ్చు సంధి అని అర్థము అ ఆలు, ఇ ఈలు, ఉ ఊలు, ఋ ౠలు (సమమైన) సవర్ణములు

సూత్రము - అ ఆ లకు అ ఆలు, ఇ ఈ లకు ఇ ఈలు,
ఉ ఊ లకు ఉ ఊలు, ఋ ౠలకు ఋ ౠలు
పరమైనపుడు వాటి దీర్ఘము ఏకాదేశమగును

ఉదా – శీత + అంశుడు శీతాంశుడు
విశిష్ట + ఆరాధ్యుడు విశిష్టారాధ్యుడు
పుండరీక + అక్షుడు పుండరీకాక్షుడు
పూజా + అర్హుడు పూజార్హుడు
ధారుణి + ఈశ్వరుడు ధారుణీశ్వరుడు
వసుమతీ + ఈశుడు వసుమతీశుడు
ప్రజా + అపకారము ప్రజాపకారము
ధరణీ + ఈశ్వరుడు ధరణీశ్వరుడు
కవి + ఇంద్రుడు కవీంద్రుడు
మహీ + ఈశుడు మహేశుడు
గిరి + ఇంద్రము గిరీంద్రము
పార్వతీ + ఈశుడు పార్వతీశుడు
ను + ఉక్తి నూక్తి
భాను - ఉదయము భానూదయము
మృదు + ఊరువు మృదూరువు
పితృ + ఋణము పిత్రృణము
సాధు + ఉచితము సాధూచితము
వధూ + ఉన్నతి వధూన్నతి
మాతృ + ఋణము మాత్రృణము

గుణసంధి

సూత్రము – అకార, ఆకారములకు ఇ ఈలు పరమైన ఎకారమును, ఉ ఊ లు పరమైన ఓకారనమును, ఋకారము పరమైన ' అర్ 'ను ఏకాదేశమగును

వివరణము – రెండు పదములకు సంధి అగును కదా అందులో మొదటి పదము చివర అ ఆ లుండి, రెండవపదము మొదట

ఇ ఈ లున్న ఆ రెంటిని కొట్టివేసి (వాటి రెంటి స్థానమున) ఏకారము వచ్చును అట్లే మొదటి పదము చివర అ ఆ లకు రెండవ పదము మొదటి అక్షరము ఉ ఊ లైన ఓకారము వచ్చును మొదటి పదము చివరనున్న అ ఆ లకు రెండవ పదము మొదట ఋకారమున్నచో 'అర్' వచ్చును

ఉదా – భూతల + ఈశుడు - భూతలేశుడు
చేతన + ఇతరము చేతనేతరము
గుణ + ఉన్నతి గుణోన్నతి
దామ + ఉదరుడు దామోదరుడు
ఉప + ఇంద్రుడు ఉపేంద్రుడు
పురుష + ఉత్తముడు - పురుషోత్తముడు
పరమ + ఈశ్వరుడు పరమేశ్వరుడు
మహా + ఋషి మహర్షి
బ్రహ్మ + ఋషి బ్రహ్మర్షి
సప్త + ఋషులు సప్తర్షులు
గంధ + ఇభము - గంధేభము
వీర + ఉద్రేకము వీరోద్రేకము
మనుజ + ఇంద్రుడు - మనుజేంద్రుడు
మహా + ఉద్యానము - మహోద్యానము
సూర్య + ఉపలము సూర్యోపలము
మహా + ఈశుడు మహేశుడు
రాక్షస + ఉత్కరము రాక్షసోత్కరము

వృద్ధి సంధి

సూత్రము – అ ఆ లకు ఏ ఐ లు పరమైన ఐకారమును, ఓ ఔ లు పరమైన ఔకారమును ఏకాదేశము అగును

వివరణము – పూర్వపదము చివర ఉన్న అ, ఆ లకు రెండవ

అతి + అంత అత్యంత
ప్రతి + అక్షము ప్రత్యక్షము
అతి + ఉన్నతి అత్యున్నతి
అభి + ఉదయము అభ్యుదయము
జాతి + అశ్వము జాత్యశ్వము
జాతి + అంధుడు జాత్యంధుడు
గౌరి + ఆరాధన గౌర్యారాధన
లక్ష్మి + అర్చన లక్ష్మ్యర్చన
దధి + ఓదనము - దధ్యోదనము
ఉ + అనవర్ణాచ్చు వ్
గురు + ఆజ్ఞ గుర్వాజ్ఞ
మధు + ఆక్తము మధ్వాక్తము
మధు + అన్నము మధ్వన్నము
మధు + ఆర్జితము - మధ్వార్జితము
పితృ + ఆర్జితము పిత్రార్జితము
మాతృ + ఆజ్ఞ మాత్రాజ్ఞ
భ్రాతృ + ఆదరము భ్రాత్రాదరము

అనునాసిక సంధి

సూత్రము – వర్గ ప్రథమాక్షరములకు (క చ ట త ప ల కు) అనునాసికములు పరమైనపుడు ఆ వర్గములోని అనునాసిక మాదేశమగును

వివరణము కచటతప వర్గులలోని మొదటి అక్షరములు మొదటి పదము చివర ఉండి, రెండవ పదము మొదటి ఙ ఞ ణ న మలు - (ఇందులో ఙ ఞ ణ లతో ప్రారంభమగు పదములు లేవు) ఉన్నచో మొదటి పదము చివర ఉన్న హల్లు స్థానమున ఆ వర్గలోని చివరి అనునాసిక మాదేశముగా వచ్చును

ఉదా – దిక్ + మండలము దిఙ్మండలములు
దిక్ + నాగుడు దిఙ్నాగుడు
దిక్ + మాత్రము దిఙ్మాత్రము
మృట్ + మయము మృణ్మయము
జగత్ + నాటకము జగన్నాటకము
అప+ మయము అమ్మయము
జగత్ + నాయకుడు జగన్నాయకుడు
స్వరత్ + మాధురి స్వరన్మాధురి
భవత్ + ముఖము భవన్ముఖము
వాక్ + మయము వాఙ్మయము

విసర్గ సంధి

1 సూత్రము అకార పూర్వకమైన విసర్గకు అ, య, హ, ర, ల, వ, వర్గతృతీయ, చతుర్థ, పంచమాక్షరములు పరమగునపుడు ఉకార మాదేశమగును

వివరణ విసర్గ మొదటి పదము చివర వచ్చినపుడు దానికి పూర్వమందు అకారమున్న యెడల (క , మం, ఇత్యాది) రెండవ పదము మొదట అ, గ, ఘ, జ, ఝ, డ, ఢ, ద, ధ, న, బ, భ, మ, య, ర, ల, వ, హ అను అక్షరములున్న యెడల ఆ విసర్గ ఉకారమగును కాగా అది వెనుకనున్న అకారముతో కలిసి (అ + ఉ ఓ) ఓగా మారును

ఉదా – మనః + గమనము మనోగమనము
తప + జయము తపోజయము
శిర + మణి శిరోమణి
శిరం + వేదన శిరోవేదన

పదము మొదట ఉన్న ఏకారము పరమైన ఐకారము వచ్చును అట్లే మొదటి పదము చివర ఉన్న అ, ఆ లకు ఓకార, ఔకారములు రెండవ పదము మొదట ఉన్నచో ఔకారము వచ్చును

ఉదా – అతులిత + ఐశ్వర్యము అతులితైశ్వర్యము
దివ్య + ఔషధము దివ్యౌషధము
మహా + ఓషధి మహౌషధి
ఏక + ఏక ఏకైక
ఏక + ఐశ్వర్యము ఏకైశ్వర్యము
భీష్మ + ఏకాదశి భీష్మైకాదశి
వన + ఓకనులు = వనౌకనులు
శ్వేత + ఐరావతము శ్వేతైరావతము
అధిక + ఐశ్వర్యము అధికైశ్వర్యము
కాంతా + ఏకాంతము కాంతైకాంతము
పాత్ర + ఔచిత్యము - పాత్రౌచిత్యము
గుణ + ఔన్నత్యము - గుణౌన్నత్యము
బింబ + ఓష్ఠి బింబోష్ఠి

యణాదేశసంధి

సూత్రము – ఇ, ఉ, ఋ లకు సవర్ణములు కాని అచ్చులు పరమైన ఇకారమునకు యకారమును, ఉకారమునకు వకారమును, ఋకారమునకు రేఫమును ఆదేశమగును

యవరలకు యణ్ణులని పేరు యణ్ణు లాదేశముగా వచ్చు సంధికాన దీనికి యణాదేశ సంధి అనిపేరు

ఉదా – ఇ + అనవర్ణాచ్చు = య్

తపః + యాగములు తపోయాగములు
యశః + ధన్యుడు యశోధన్యుడు
తప + ధనుడు తపోధనుడు
తమః + హరుడు తమోహరుడు
తప + వృత్తి తపోవృత్తి
మనః + జవము మనోజవము

2 సూత్రము విసర్గకు శషసలు పరమైనచో క్రమముగా శషసలు ఆదేశములగును

ఉదా – తప + శక్తి తపశ్శక్తి
చతు + షష్టి చతుష్షష్టి
మన + తాపము మనస్తాపము
శిర. + త్రాణము శిరస్త్రాణము

3 సూత్రము విసర్గకు క, ఖ, ప, ఫ, లు పరమగునపుడు మార్పురాదు

ఉదా – శిరః + కంపము శిరఃకంపము
అంహః + పంకము అంహఃపంకము
మన + ఫలకము - మన ఫలకము
తపః + ఫలము తపఃఫలము
స్వః + పురము స్వఃపురము
తపః + పరిపాకము తపఃపరిపాకములు
తేజః + పుంజము తేజ పుంజము

4 సూత్రము విసర్గకు చ ఛ లు పరమైన శకారమును, ట ర లు పరమైన షకారమును, త ధ లు పరమైన సకారము ఆదేశమగును

ఉదా మనః + చలనము మనశ్చలనము
ధను + టంకారము ధనుష్టంకారము
మనః + తత్వము మనస్తత్వము
తేజం + ఛవి - తేజశ్ఛవి
తేజ + తత్వము తేజస్తత్వము

సూత్రము విసర్గకు కొన్ని చోట్ల రేఫము వచ్చును
ఉదా ధనుః + విద్య ధనుర్విద్య
చతు + వాద్యములు చతుర్వాద్యములు
అంతః + అంగము అంతరంగము
బహిః + అంగము - బహిరంగము
చతుః + భుజుడు చతుర్భుజుడు

శ్చుత్వ సంధి

సూత్రము నకార త వర్గములకు శకార త వర్గములు పరమైనచో
శకార చ వర్గములగును

ఉదా – శరత్ + చంద్రుడు శరచ్చంద్రుడు
మనస్ + శాంతి మనశ్శాంతి
చలత్ + చటులము చలచ్చటులము
తత్ + శాంతి తచ్ఛాంతి

జశ్త్వ సంధి

సూత్రము కచటతపలకు అచ్చులు, వర్గతృతీషరములు హయవరలు
పరమైనచో క్రమముగా గజడబలాదేశమగును

ఉదా వాక్ + ఈశుడు వాగీశుడు
దివిషత్ + అన్నము దివిషదన్నము

సత్ + వంశము - సద్వంశము
జగత్ + ఈశుడు = జగదీశుడు
తత్ + ఆది - తదాది
సత్ + ఆరాధ్యుడు - సదారాధ్యుడు
జగత్ + ఆధారుడు = జగదాధారుడు
తత్ + ఏకము = తదేకము

పర సవర్ణసంధి

సూత్రము – పదాంతమందలి తకారమునకు లకారము పరమైనచో పర సవర్ణము (లకారము) ఆదేశమగును

ఉదా తత్ + లయము తల్లయము
విద్యుత్ + లత - విద్యుల్లత
సుహృత్ + లాభము - సుహృల్లాభము
లసత్ + లక్ష్మి లసల్లక్ష్మి

ఉకార సంధి

సూత్రము – ఉత్తునకచ్చు పరమగునపుడు సంధియగును

వివరణ – ఉత్తు అనగా హ్రస్వమైన ఉకారము అచ్చు అనగా అ మొదలు ఔ వరకు గల అక్షరములు మొదటి పదము చివర హ్రస్వ ఉకార ముండి, దానికేదైన అచ్చు పరమైనచో ఉకారము లోపించి, రెండవ పదము మొదట ఉన్న అచ్చు నిలుచును

ఉదా వాడు + అనెను వాడనెను

ఇట్లు + అనియె ఇట్లనియె
సైపుము + అయ్య సైపుమయ్య
అభిముఖుడు + అయి అభిముఖుడయి
చోటు + ఇచ్చు చోటిచ్చు
ఏతాము + ఎత్తెను ఏతామెత్తెను
పదము + అన్నన్ పదమన్నన్
భద్రము + అగు భద్రమగు
ముడుపు + ఇచ్చు ముడుపిచ్చు
కాలు + ఆడు కాలాడు
దళము + ఎక్కి దళమెక్కి
పాడవు + అడగించు పాడవడగించు

ప్రథమేతర విభక్తిసంధి

సూత్రము – ప్రథమేతర విభక్తి, శత్రర్థకవర్ణంబులందున్న ఉకారము నకు సంధి వికల్పముగానగును

వివరణము – ప్రథమా + ఇతర విభక్తి ప్రథమ కాక తక్కిన విభక్తులలో ఉన్న ఉకారమునకు నున్, కొరకున్, కున్, అందున్, శత్రర్థ కవర్ణంబులకు సంస్కృతములో శతృ ప్రత్యయము యొక్క అర్థములో అనగా వర్తమానార్థమున తెలుగులో వచ్చు చు వర్ణమునకు వచ్చుచున్, వెళ్ళుచున్ మొ అచ్చుపరమైనచో సంధి వికల్పము

ఇక్కడ చివర 'న్' ఉన్నది కాని సూత్రము చెపి)నందున అదిలోపించి, దానికి వెనుకనున్న ఉకారమునకు సంధియగుఁ సంధి కాని పక్షమున నకారముతో కలియును

నిన్నున్ + అడిగితి నిన్నడిగితి సంధియైన రూపము
నిన్ను నడిగితి సంధికాని రూపము

వాని కొఱకున్ + ఇచ్చితి = వానికొఱకిచ్చితి
వాని కొఱకు నిచ్చితి

అందున్ + ఉన్నాడు = అందున్నాడు
అందు నున్నాడు

వచ్చుచున్ + ఉండెను = వచ్చుచుండెను
వచ్చుచు నుండెను

పడతులకున్ + ఇచ్చు - పడతులకిచ్చు
నన్నున్ + అనుపు = నన్ననుపు
నిన్నున్ + ఒడబడ = నిన్నొడబడ
నాకున్ + ఎదురై = నా కెదురై
హరికిన్ + అర్ఘ్యము = హరికర్ఘ్యము
వృద్ధులకున్ + ఎల్ల = వృద్ధులకెల్ల
పరచుచున్ + ఉన్నంత = పరచుచున్నంత
అచ్యుతునకున్ + ఇచ్చితిమి = అచ్యుతునకిచ్చితిమి

యడాగమ సంధి

సూత్రము - సంధి లేనిచోట స్వరంబు కంటె బరంబయిన స్వరంబునకు యడాగమంబగు

వివరణము - ఏ సూత్రము చేతను సంధి కానిచోట, స్వరంబు కంటెన్ = అచ్చుకన్న పరమయిన అచ్చునకు యడాగమము వచ్చును పూర్వపదము చివర, రెండవ పదము మొదట అచ్చులున్నచో వాటి మధ్యన యకారము (య్) వచ్చి చేరును

మా + ఇల్లు మా + య్ + ఇల్లు = మా ఇల్లు
మీ + అమ్మ = మీ + య్ + అమ్మ = మీయమ్మ
హరి + అతడు - హరియతడు

అకార సంధి

సూత్రము – అత్తునకు సంధి బహుళము
వివరణము మొదటి పదము చివర ఉన్న హ్రస్వ అకారమునకు అచ్చు పరమైనపుడు బహుళముగా సంధి అగును

బహుళమనగా 4 రకములు

1 నిత్యముగా వచ్చుట

నిత్యముగా వచ్చునదెప్పు డనగా హ్రస్వమైన అకారమునకు ఆర్యాంబాద్యర్థక పదములు అయ్య, అమ్మ, అక్క, అప్ప, అవ్వ, ఆకు, అంత, అరును, మున్నగునవి పరమగునపుడు సంధి అగును

రామ + అన్న రామన్న
సీత + అమ్మ సీతమ్మ
వెంక + అప్ప వెంకప్ప
రామ + అక్క రామక్క
కృష్ణ + అప్ప కృష్ణప్ప
పెద్ద + అన్న పెద్దన్న
తిమ్మ + అక్క తిమ్మక్క
రవ్వ + అంత రవ్వంత
చింత + ఆకు చింతాకు
తిమ్మ + అరుసు తిమ్మరుసు



2 నిత్యముగా సంధిరాకపోవుట

స్త్రీ వాచక, తత్సమ, సంబోధనాంతములకు సంధిరాదు కావ యడాగమము వచ్చును

అమ్మ + యిచ్చెను అమ్మయిచ్చెను
సీత + అనెను సీతయనెను
మిత్రుడ + అదిగో మిత్రుడయదిగో

3 వికల్పముగా వచ్చుట

మేన + అల్లుడు = మేనల్లుడు, మేనయల్లుడు

మేన + అత్త మేనత్త, మేనయత్త

పుట్టిన + ఇల్లు = పుట్టినిల్లు, పుట్టినయిల్లు

చూడక + యుండెను - చూడకుండెను, చూడక యుండెను

4 వికృత రూపమువచ్చుట

తమల + ఆకు - తమలపాకు

ఒక + ఒక ఒకానొక

ఇ కా ర సం ధి

1 సూత్రము – ఏమ్యాదుల ఇకరమునకు సంధి వికల్పము

వివరణము – ఏమి, ఏది, ఏవి, అది, ఇది, ఇవి, కిన్ - వీటికి చివర ఉన్న హ్రస్వ ఇకారమునకు అచ్చుపరమైనచో సంధి వికల్పముగానగును సంధి రాని పక్షమున యడాగమము నగును

ఏమి + అంటివి = ఏమంటివి, ఏమి యంటివి

ఏది + ఉన్నది = ఏదున్నది, ఏది యున్నది

ఏవి + ఇవి - ఏవివి, ఏవి యివి

ఇది + ఎవరిది = ఇదెవరిది, ఏది యెవరిది

వానికిన్ + ఇచ్చితివి వానికిచ్చితివి, వానికి నిచ్చితివి

2 సూత్రము – క్రియా పదములందిత్తునకు సంధి వికల్పము

వివరణము – క్రియా పదములలో భూతకాలము ప్రథమ, ఉత్తమ పురుషలలోని ఇకారమునకు సంధి వికల్పముగానగును

వెళ్ళిరి + అపుడు వెళ్ళిరపుడు, వెళ్ళిరి యపుడు

చెప్పితిమి + అది - చెప్పితిమది, చెప్పితిమి యది

3 సూత్రము మధ్యమ పురుషక్రియలందిత్తునకు సంధియగు

చూచితివి + అపుడు చూచితివపుడు

చేసితిరి + ఇపుడు చేసితిరిపుడు

4 సూత్రము – క్ష్వార్థంబైన యిత్తునకు సంధిలేదు

భూతకాలిక అనమాపకక్రియ క్ష్వార్థకము దాని యికారమునకు సంధికాదు

చేసి + ఇపుడు చేసియిపుడు

వచ్చి + ఇచ్చెను - వచ్చియిచ్చెను

చెప్పి + అంపెను చెప్పియంపెను

గసడదవాదేశ సంధి

సూత్రము – ప్రథమమీద పరుషములకు గసడదవలాదేశమగు

వివరణము – ప్రథమావిభక్తి లేక కళయైన మొదటి పదము మీద ఉన్న కచటతపలకు క్రమముగా గసడదవలగు

అతడు + కలవాడు అతడు గలవాడు

వాడు + చేసెను - వాడు సేసెను

ఇతడు + టక్కరి ఇతడు డక్కరి

ఆమె + తొలగెను ఆమె దొలగెదు

వారు + పోయిరి వారు వోయిరి

ప్రియము + చేసెను ప్రియముసేసెను

హితవు + చెప్పెను హితవు సెప్పెను

వాడు + పోగా వాడువోగా

బయలు + చేయు బయలుసేయు

ఎడ + కలుగ ఎడగలుగ

హింస + చేయక హింస సేయక

ఏము + పోయిన - ఏము వోయిన

ఇట్లు + పలుక - ఇట్లు వలుక

2 సూత్రము – ద్వంద్వంబునం బదంబుపై పరుషములకు గనడద వలగు

వివరణము – తెలుగు పదములతోనైన ద్వంద్వ సమానములు రెండవపదము మొదటనున్న కచటతపలకు క్రమముగా గనడదవల గును

కూర + కాయలు కూరగాయలు
టక్కు + టెక్కు టక్కుడెక్కులు
అక్క + చెల్లెలు అక్కచెల్లెండ్రు
కాలు + చేయి కాలుసేతులు
తల్లి + తండ్రి తల్లిదండ్రులు
కాయ + కసరు కాయకసరులు
అన్న + తమ్ముడు అన్నదమ్ములు

సరళాదేశ సంధి

1 సూత్రము – ద్రుత ప్రకృతికము మీది పరుషములకు సరళము లగు

2 సూత్రము – ఆదేశ సరళములకు ముందున్న ద్రుతమునకు బిందు సంశ్లేషములు విభాషనగు

వివరణము – ద్రుత మనగా నకారము నకారము చివరనున్న పదములు ద్రుత ప్రకృతికములు మొదటి పదము ద్రుత ప్రకృతికమై, రెండవ పదము మొదట పరుషములున్న సరళములు గజడదబలు ఆదేశము లగును అట్లు ఆదేశమైన సరళములకు ముందు వెనుక

ిన్న ద్రుతమునకు బిందు - అర్ధబిందువు అరనున్న, నిండునున్న,న
ంశ్లేషము మీది హల్లుతో కూడికొనుట వికల్పముగానగును

నన్నున్ + చూచి - నన్నుజూచి, నన్నుంజూచి, నన్నున్జూచి
రొప్పగన్ + చనియె = రొప్పగజనియె, రొప్పగంజనియె,
రొప్పగన్జనియె

తమలోనన్ + తారు తమలోనదారు,తమలోనందారు,
తమలోనన్దారు

పోలెన్ + కాక పోలెఁగాక, పోలెంగాక, పోలెన్గాక
భార్యన్ + చేసె భార్యఁజేసె, భార్యంజేసె
పురిన్ + కొల్పె పురిఁగొల్పె, పురింగొల్పె
ప్రార్థించుటన్ + చేసి ప్రార్థించుటంజేసి, ప్రార్థించుటఁజేసి

సూత్రము – ద్రుతంబునకు నరళస్థిరంబులు పరంబులగున
పుడు లోపసంశ్లేషములు విభాషనగు

వివరణము – ద్రుతమునకు నకారమునకు నరళములు గజడద
బలు (సహజములైనవి), స్థిరములు పరుషనరళములు, ద్రుతమైన
నకారములను, పరమైనపుడు లోపముకాని, సంశ్లేషము మీది హల్లుతో
కూడికొనుట జరుగును

వచ్చెను + గోవులు వచ్చెగోవులు, వచ్చెన్గోవులు,
వచ్చెను గోవులు

మెఱసెను + ఖడ్గము మెఱసెఖడ్గము, మెఱసెన్ఖడ్గము,
మెఱసెను ఖడ్గము

సూత్రము – వర్గయుక్సరళములు పరములగునపు డొకానొకచో
ద్రుతమునకు బూర్ణ బిందువును గానంబడియెడి

వివరణము, – వర్గయుక్కులు వర్గములలో 2, 4 అక్షరములు

ఖ, ఘ, ఛ, ఝు, ర, ఢ, ధ, ధ, ఫ, భ, లు, సరళములు - గజడదబలు పరములైనచో నకారమునకు బదులు పూర్ణబిందువు - నిండుసున్న వచ్చును

వచ్చెను + ధాత్రీపతి - వచ్చెంధాత్రీపతి
పాడెను + గంధర్వుడు పాడెం గంధర్వుడు
కన్ + దోయి కందోయి

సూత్రము – తాను నేను పదంబుల ద్రుతమునకు సంశ్లేషంబు లేదు

వివరణము – తాను, నేను అను పదములలోని ద్రుతమునకు సంశ్లేషము రాదు

తాను చదివె తాఁజదివె, తానుజదివె
తాను + వచ్చె తావచ్చె, తానువచ్చె

సూత్రము – తలంబ్రాలు, మొదలగు సమానంబుల ద్రుతము నకు లోపము లేదు

వివరణము – తలంబ్రాలు మున్నగు సమానములలో నకారము నకు లోపము రాదు

తలన్ + ప్రాలు తలఁబ్రాలు, తలంబ్రాలు
ఒడిన్ + ప్రాలు - ఒడిఁబ్రాలు
సేసన్ + ప్రాలు సేసఁబ్రాలు
ఊరన్ + పంది = ఊరఁబంది
ఊరన్ + పిచ్చుక ఊరఁబిచ్చుక
తోడన్ + పుట్టువు తోడఁబుట్టువు, తోఁబుట్టువు
ఒల్లన్ + పాటు ఒల్లఁబాటు
ఒడన్ + పాటు ఒడఁబాడు

ద్విరుక్తటకార సంధి

1 **సూత్రము** – కుఱు, చిఱు, కడు, నడు, నిడు, శబ్దముల యందలి ఱ, డలకచ్చు పరంబగునపుడు ద్విరుక్తటకారంబగు

వివరణము – కర్మధారయ సమాసములో మొదటి పదముగా నున్న - కుఱు, చిఱు, కడు, నడు, నిడు, అను పదములకు అచ్చు పరమైనపుడు ఈ పదములలో చివర ఉన్న ఱ, డ అను అక్షరములను కొట్టివేసి, వాని స్థానమున ద్విరుక్తటకారము —'ట్ట్' ఆదేశముగా వచ్చును

కుఱు + ఉనురు కుట్టు + ఉనురు కుట్టునురు
చిఱు + ఎలుక చిట్టెలుక
కడు + అలుక కట్టలుక
నడు + ఇల్లు - నట్టిల్లు
నిడు + ఊర్పు నిట్టూర్పు
కడు+ ఆయితము = కట్టాయితము
కడు + ఎదురన్ కట్టెదురన్

2 **సూత్రము** – ఆమ్రేడితంబు పరంబగునపుడు కడాదుల తొలి యచ్చు మీది వర్ణంబులకెల్ల అదంతంబగు ద్విరుక్తటకారంబగు

వివరణము – ఆమ్రేడితమనగా ద్విరుక్తము యొక్క పరరూపము కడ + కడ అని రెండుసార్లు చెప్పబడిన ఒకే పదములో రెండవ పదము అది పరమైనపుడు కడాదుల తొలియచ్చు మీది వర్ణములు కడ ఈ పదములో క్ + అ, డ్ + అ అని రెండు అచ్చులున్నవి అందు తొలియచ్చు

- ककారము మీది అచ్చు దాని తర్వాత ఉన్న అక్షరములన్నియు పోవును వాటి స్థానమున అదంతంబయిన = అకారాంతమైన - ద్విరుక్తటకారము = ' ట్ట ' ఆదేశమగును

కడ + కడ = కట్టకడ
చివర + చివర = చిట్టచివర
మొదలు + మొదలు = మొట్టమొదలు
తుద + తుద = తుట్టతుద
కొన + కొన = కొట్టకొన
మధ్యాహ్నము + మధ్యాహ్నము - మట్టమధ్యాహ్నము
తొలి + తొలి = తొట్టతొలి

పుంప్వాదేశ సంధి

సూత్రము – కర్మధారయంబులందు మువర్ణమునకు 'పు, ంపు' నున్న ' ము ' కారమునకు ' పు ' లేక ' ంపు ' ఆదేశమగును

నరనము + మాట = నరనపుమాట, నరనంపుమాట
విరనము + వాక్కు - విరనంపు వాక్కు, విరనపు వాక్కు
నిక్కము + నీలము = నిక్కపునీలము, నిక్కంపు నీలము
వజ్రము + కవచము వజ్రపు కవచము, వజ్రంపు కవచము
అక్కజము + గానవిద్య = అక్కజంపు గానవిద్య
వర్ణము + మేనిడాలు వర్ణంబు మేనిడాలు
జన్నము + పరికరము జన్నంపు పరికరము
వివిధము + సొమ్ములు వివిధంపు సొమ్ములు
జవ్వనము + తిమురు జవ్వనపు దిమురు

టుగాగమ సంధి

సూత్రము – కర్మధారయంబులందు ఉత్తునకచ్చు పరమగున పుడు టుగాగమంబగు

వివరణము – కర్మధారయ సమానములో మొదటి పదము చివరఉన్న ఉకారమునకు రెండవ పదము మొదటి అచ్చు ఉన్నచో టుగాగమ మగును

చెక్కు + అద్దములు చెక్కుటద్దములు
చెక్కు + ట్ + అద్దములు
కఱకు + అమ్మ కఱకు + ట్ + అమ్మ కఱకుటమ్మ
వేల్పు + ఆవు + వేల్పుటావు
పండు + ఆకు - పండుటాకు

మదము + ఏనుగు మదపుటేనుగు ఇక్కడ పుంప్వాదేశ సంధి, టుగాగమ సంధి రెండును వచ్చినవి

నిక్కము + ఉత్తరువు - నిక్కపుటుత్తరువు

సూత్రము – కర్మధారయంబులందు పేర్వాదుల కచ్చు పరమ గునపుడు టుగాగమము విభాషనగు

వివరవణము – పై సూత్రమున చెప్పిన రీతిగా మొదటి పదముపేరు, తలిరు, చిగురు, అలరు మున్నగు పదములకు అచ్చు పరమైనచో టుగాగమము వికల్పముగానగును టుగాగమము రానిచో ఉకారసంధి అగును

పేరు + ఉరము పేరురము, పేరుటురము
చిగురు + ఆకు చిగురుటాకు, చిగురాకు
తలిరు + ఆకు తలిరుటాకు, తలిరాకు
అలరు + అమ్మ అలరుటమ్మ, అలరమ్మ

రుగాగమ సంధి

1 సూత్రము – కర్మధారయంబునందు పేదాదులకు ఆలు శబ్దము పరమగునపుడు రుగాగమంబగు

వివరణము – కర్మధారయ సమాసమున పేద మున్నగు శబ్దములకు, ఆలు శబ్దము పరమయినచో రుగాగమము వచ్చును ఆలు అనగా ఇక్కడ స్త్రీ అని మాత్రమే అర్థము

పేద + ఆలు పేద + ర్ + ఆలు పేదరాలు
బీద + ఆలు - బీద + ర్ + ఆలు = బీదరాలు
కొమ + ఆలు కొమ + ర్ + ఆలు కొమరాలు
మనుమ + ఆలు మనుమ + ర్ + ఆలు మనుమరాలు
ఐదువ + ఆలు - ఐదువ + ర్ + ఆలు ఐదువరాలు
జవ్వని + ఆలు జవ + ర్ + ఆలు జవరాలు
ముద్ద + ఆలు - ముద్ద + ర్ + ఆలు - ముద్దరాలు
బాలెంత + ఆలు - బాలెంత + ర్ + ఆలు బాలెంతరాలు
గొడ్డు + ఆలు - గొడ్డు + ర్ + ఆలు గొడ్డురాలు

2 సూత్రము – కర్మధారయంబున తత్సమ శబ్దంబులకు ఆలు శబ్దము పరమగునపుడు అత్వమున కుత్వమును రుగాగమంబునగు

వివరణము – కర్మధారయ సమాసములో మొదటి పదము తత్సమ శబ్దమైన దానికి ఆలు శబ్దము పరమైనచో, తత్సమ శబ్దము చివర ఉన్న అకారము ఉకారముగా మారిన తర్వాత రుగాగమమువచ్చును

రుగాగమ సూత్రములో మొదటిది తెలుగు పదములకు సంబంధించినది కాగా, రెండవది సంస్కృత శబ్దములకు సంబంధించినదని తెలియవలయును

ధీర + ఆలు - ధీరు + ర్ + ఆలు ధీరురాలు
వీర + ఆలు = వీరు + ర్ + ఆలు = వీరురాలు
నాయక + ఆలు నాయక + ర్ + ఆలు = నాయకురాలు
బుద్ధిమంత + ఆలు బుద్ధిమంతు + ర్ + ఆలు - బుద్ధిమంతురాలు
ధీమంత + ఆలు - ధీమంతురాలు

నుగాగమ సంధి

1 **సూత్రము** – ఉదంత తద్ధర్మార్థక విశేషణంబులకు అచ్చు పరమగునపుడు నుగాగమంబగు

వివరణము – హ్రస్వమైన ఉకారము చివరకల తద్ధర్మకాలిక క్రియాజన్య విశేషణమునకు అచ్చు పరమైనచో నుగాగమ మగును

వచ్చు + అతడు వచ్చునతడు
చదువు + అది చదువునది
వచ్చెడు + అతడు = వచ్చెడునతడు
చదివెడు + ఆమె – చదివెడునామె
చెప్పు + అవి చెప్పునవి
వ్రాసెడు + అతడు వ్రాసెడు నతడు
వెళ్ళెడు + అతడు వెళ్ళెడునతడు

2 **సూత్రము** – షష్ఠీసమాసంబునందుకార ఋకారములకు అచ్చు పరమగునపుడు నుగాగమంబగు

వివరణము – షష్ఠీ తత్పురుష సమాసములో పూర్వపదము చివర ఉకారము కాని, ఋకారముగాని ఉన్నచో, దానికి అచ్చు పరమైనపుడు నుగాగమమగును

రాజు (యొక్క) + ఆజ్ఞ రాజునాజ్ఞ
గురువు (యొక్క) + ఆన గురువునాన
చెరువు (యొక్క) + ఒడ్డ - చెరువునొడ్డ
విధాతృ (యొక్క) + ఆనతి విధాతృనానతి
నవితృ (యొక్క) + అంశ = నవితృనంశ

3 సూత్రము - సమాసంబుల నుదంతంబులగు స్త్రీ నపుంబుల కును, పుంపులకును పరుష నరళంబులు పరంబులగునపుడు నుగాగమంబగు

వివరణము - సమాసములో హ్రస్వ ఉకారము చివర ఉన్న - స్త్రీ నపుములు అనగా ప్రథమావిభక్తి లేని పదములకును, పుంపులకును, పరుషములు కచటతపలు, నరళములు - గజడదబలు పరమైనచో నుగాగమమగును

నుగాగమము రాగానే ద్రుత కార్యము అనగా పరుషములు సరళములులుగా మారును బిందు సంశ్లేషములు ద్రుతమునకు వచ్చును అరసున్న, నిండుసున్న, సంశ్లేషము వచ్చిన రూపములు మూడును, సహజ సరళములు పరమైనపుడు 'న్' లోపించిన రూపము, పూర్ణబిందురూపము, సంశ్లేష రూపము ఇట్లు మూడు రూపములు వచ్చును

చిగురు + కేలు చిగురు + న్ + కేలు చిగురుఁగేలు, చిగురుం గేలు, చిగురున్గేలు
పసరు + పిందె పసరు + న్ + పిందె పసరుఁబిందె, పసరుం బిందె, పసరున్బిందె
సింగపు + కొదమ సింగపు + న్ + కొదమ సింగపుఁగొదమ, సింగంపుంగొదమ, సింగపున్గొదమ
ముత్తెము + చిప్ప పుత్తెపు + న్ + చిప్ప ముత్తెపుఁజిప్ప, ముత్తెపుంజిప్ప, ముత్తెపున్జిప్ప,

చెఱకు + గడ - చెఱకున్ + గడ చెఱకుఁగడ, చెఱకుంగడ,
చెఱకున్గడ

తళుకు + గజ్జెలు తళుకు గజ్జెలు, తళుకుం గజ్జెలు,
తళుకు న్గజ్జెలు

సూత్రము – ఉదంత స్త్రీ సమంబులకును, పుంపులకును,
అదంతగుణ వాచకంబులకును తనంబు పరంబగు
నపుడు నుగాగమంబగు

వివరణ – పూర్వపదము ఉదంత స్త్రీ సమము అనగా ప్రథమైక వచన ప్రత్యయము లోపించి, ఉకారాంతముగాని, మువర్ణమునకాదేశము పుంపులు వచ్చినదిగాని, అకారాంత గుణవాచకము గాని అయి దానికి 'తనము' పరమైన నుగాగమము వచ్చును నకారము రాగానే ద్రుతకార్యము బిందు సంశ్లేషములు చేయదగును

సొగసు + తనము సొగసు + న్ + తనము సొగసుఁదనము,
సొగసుందనము, సొగసున్ననము

తెల్ల + తనము తెల్ల + న్ + తనము తెల్లఁదనము, తెల్లందనము,
తెల్లన్ననము

ఉదాహరణములలో మొదటిది స్త్రీ సమము, రెండవది పుంపులు, మూడవది అదంతగుణవాచకము

నల్ల + తనము నల్లఁదనము
పచ్చ + తనము పచ్చఁదనము
కఱకు + తనము కఱకుఁదనము
మొఱకు + తనము మొఱకుఁదనము
విన్న + తనము విన్నఁదనము

వాడితనము ఇక్కడ 'వాడి' అన్నది ఇకారాంతముగాని, ఉకారాంతము కాదుకనుక నుగాగమము రాలేదు

ఆమ్రేడిత సంధి

1 సూత్రము – అచ్చునకు ఆమ్రేడితము పరంబగునపుడు సంధి తఱుచుగనగు

వివరణము – ఆమ్రేడితమనగా రెండుసార్లు చెప్పబడిన పదములో రెండవసారి చెప్పబడినది అది పరమైనపుడు మొదటి పదము చివరనున్న అచ్చునకు సంధి వికల్పముగానగును

ఔర + ఔర ఔరౌర
ఓహో + ఓహో ఓహోహ్హో
ఎట్టూ + ఎట్టూ ఎట్టెట్టూ
అయ్యో + అయ్యో అయ్యయ్యో
ఎందున్ + ఎందున్ ఎందెందున్
అందున్ + అందున్ అందందున్

2 సూత్రము – అచ్చున కామ్రేడితము పరమగునపుడు విభక్తి లోపంబు బహుళముగనగు

వివరణము – విభక్తి ప్రత్యయము చివరనున్న పదమునకు అదే పదము పరమైనచో మొదటి పదము చివరనున్న విభక్తి ప్రత్యయము బహుళముగా లోపించును

అప్పటికిన్ + అప్పటికిన్ - అప్పటప్పటికిన్
అక్కడన్ + అక్కడన్ అక్కడక్కడన్
ఇంటన్ + ఇంటన్ ఇంటింటన్
ఊరన్ + ఊరన్ ఊరూరన్
ఇంచుక + ఇంచుక ఇంచించుక
నాడు + నాడు నానాడు

3 సూత్రము – అందదుకు ప్రభృతులు యథాప్రయోగంబుగ గ్రాహ్యంబులు

వివరణము – అదుకు, ఇంక, చెదరు, తుమురు, తునియ, మిట్లు, మున్నగు పదములకవే పదములు పరమైనపుడు ఒకే రకమైన రూపము రాకుండుటచే దేనికేరూపము ప్రయోగమున కన్పడుచున్నదో అట్టి రూపము గ్రహింపదగినదని తాత్పర్యము

అదుకు + అదుకు = అందదుకు
ఇంకులు + ఇంకులు - ఇట్టింకులు
ఇగ్గులు + ఇగ్గులు - ఇట్టిగ్గులు
తుమురు + తుమురు - తుత్తుమురు
తునియలు + తునియలు తుత్తునియలు
చెదరు + చెదరు చెల్లాచెదరు
మిట్లు + మిట్లు - మిఱుమిట్లు

ప్రాతాది సంధి

1 **సూత్రము** – సమాసంబునం బ్రాతాదుల తొలియచ్చు మీఁది వర్గంబులకెల్ల లోపంబు బహుళంబుగనగు

2 **సూత్రము** – లుప్త శేషంబునకు పరుషములు పరములగునపుడు నుగాగమంబగు

వివరణము – సమాసములో ప్రాఁత, లేఁత, పూవు, మున్నగు పదములకు తొలియచ్చు మీది వర్ణములకు తొలియచ్చు ప్రా, లే, పూ, వరకు ఉన్న ఆ, ఏ, ఊ, కారములు, ఆపై నున్న అక్షరములు ఎన్ని ఉన్నను లోపించును అప్పుడు ఆ పదమును ప్రా, లే, పూ అని మిగులును ఆపైన 2వ సూత్రముచే లుప్త శేషంబునకు లోపించగా మిగిలిన దానికి, పరుషములు కచటతపలు, పరమైనచో నుగాగమమ గును నకారము రాగానే ద్రుతకార్యమైన బిందు, సంశ్లేషలు వచ్చును

ప్రాఁత + తోఁట = ప్రాఁదోఁట
లేఁత + కొమ్మ లే + న్ + కొమ్మ = లేఁగొమ్మ

పీనిలో దీర్ఘము మీదిది కాన నిండునున్న రాదు హ్రస్వము మీదిదైన పూర్ణబిందువును వచ్చును దీర్ఘముమీద అరసున్న మాత్రమే వచ్చును

లేఁత + పచ్చిక - లే + న్ + పచ్చిక లేబచ్చిక
పూవు + తోఁట పూ + న్ + తోఁపూఁదోట
మీదు + కడ = మీ + న్ + కడ = మీఁగడ
కెంపు + తామర - కె + న్ + తామర = కెందామర
చెన్ను + తొవ చె + న్ + తొవ = చెందొవ
ప్రాఁత + చీర ప్రా = న్ - చీర ప్రాఁజీర
ప్రాఁత + చదువు ప్రా + న్ + చదువు - ప్రాఁజదువు

1 ప్రాఁత + బడి = ప్రాఁబడి, ప్రాఁతబడి
2 లేఁత + దూడ - లేదూడ, లేఁతదూడ
3 పూవు + రెమ్మ పూరెమ్మ, పూవురెమ్మ
4 ప్రాఁత + గట్టు - ప్రాగట్టు, ప్రాఁతగట్టు
5 లేఁత + నవ్వు లేనవ్వు, లేఁతనవ్వు

చివరి అయిదు ఉదాహరణములలోను ప్రాతాదులకు సరళములు, స్థిరములు పరమైనందున నుగాగమము రాలేదు ప్రాతాదులకు లోపము వికల్పము కనుక 'ప్రాఁత' అను రూపములతో ఉండిపోయినది

క్రొత్తాది సంధి

3 సూత్రము - క్రొత్త శబ్దమునకాద్యక్షర శేషంబునకు కొన్ని యెడల నుగాగమంబును, కొన్ని యెడల మీది హల్లునకు ద్విత్వంబునగు

వివరణము – పైన చెప్పిన పాత శబ్దమునకు వలెనే క్రొత్త శబ్దమునకును అద్యక్షర శేషంబునకు మొదటి అక్షరము మాత్రమే మిగిలిన దానికి, 1వ సూత్రముచే మొదటి అక్షరము మాత్రమే మిగులును కదా ఆపైన పరుషములు పరమైన నుగాగమమును, నరళములు, స్థిరములు పరమైన మీది హల్లునకు ద్విత్వమును అగును

క్రొత్త + చాయ = క్రొ + న్ + చాయ క్రొంజాయ
క్రొత్త + పసిడి - క్రొ + న్ + పసిడి క్రొంబసిడి
క్రొత్త + చినుకు - క్రొ + న్ + చినుకు = క్రొంజినుకు
క్రొత్త + పంట క్రొ + న్ + పంట క్రొంబంట

కొన్నిచోట్ల పరుషములు పరమైనను నుగాగమము రాదు అందుచే మీది హల్లునకు ద్విత్వము వచ్చును

క్రొత్త + తావి క్రొత్తావి
క్రొత్త + కారు - క్రొక్కారు

పరుషేతరములు పరమైనపుడు మీది హల్లునకు ద్విత్వమగును

క్రొత్త + మావి క్రొమ్మావి
క్రొత్త + నగ = క్రొన్నగ
క్రొత్త + గండి క్రొగ్గండి
క్రొత్త + మెరుగు క్రొమ్మెరుగు
క్రొత్త + కుండ క్రొత్తకుండ
క్రిందు + కడుపు క్రిఁగడుపు
క్రిందు + కాలు క్రిఁగాలు

4 సూత్రము – అన్యంబులకు సహితమిక్కార్యంబు కొండొకచో గానంబడియెడి

వివరణము – క్రొత్త శబ్దమే కాక మరికొన్ని శబ్దములకు కూడ, ఇక్కార్యము ఆద్యక్షరము మాత్రమే మిగులుట, నుగాగమము వచ్చుట, మీది హల్లునకు ద్విత్వము వచ్చుట - ఇవి వచ్చును

పది + తొమ్మిది ప + న్ + తొమ్మిది - పందొమ్మిది
తొమ్మిది + పది తొ + న్ + పది తొంబది
నిండు + వెఱ ని + వె + ఱ నివ్వెఱ
నెఱ + తఱి నె + తఱి నెత్తఱి
నిండు + వెఱగు ని + వెఱగు నివ్వెఱగు
నెఱ + మనము నె + మనము నెమ్మనము
కవ + వడి క + వడి కవ్వడి
నెఱ + మది నె + మది నెమ్మది

ఇత్వసంధి

సూత్రము – చేతతోడ వలనల కిత్వంబు సమానంబులందగు

వివరణము – సమాసములో మొదటి పదము చివర చేత, తోడ, వలనలు ఉన్నచో, వానికి ఇకారము వచ్చును

నా చేతన్ + మాత్ర నా చేతి మాత్ర
వానితోడన్ + చెలిమి వానితోడి చెలిమి
దొంగలవలనన్ + భయము దొంగల వలన భయము

పడ్వాది సంధి

సూత్రము – పడ్వాదులు పరమగునపుడు మువర్ణమునకు లోపపూర్ణ బిందువులు విభాషనగు

వివరణము – మొదటి పదము చివర 'ము'కారముండి పడు, పాటు, పఱచు, మున్నగు 'పడు' రూపములు పరమైనపుడు, వెనుకనున్న ము వర్ణము లోపించుట లేదా దాని స్థానమున నిండు సున్న వచ్చుట జరుగును

భయము + పడెను భయపడెను, భయం పడెను, భయము పడెను

సూత్రము + పట్టె సూత్రపట్టె, సూత్రం పట్టె , సూత్రము పట్టె

భంగము + పాటు భంగపాటు, భంగంపాటు, భంగము పాటు

ఆయాసము + పడు ఆయాసపడు, ఆయాసం పడు, ఆయాసము పడు

దుఃఖము + పడు దుఃఖముపడు, దుఃఖపడు, దుఃఖంపడు

సుఖము + పడు సుఖపడు, సుఖముపడు, సుఖంపడు

విశదము + పఱచు విశదపఱచు, విశదంపఱచు, విశదముపరచు

త్రికసంధి

1 సూత్రము – ఆ, ఈ, ఏ లు త్రికమనబడు

2 సూత్రము – త్రికము మీది అసంయుక్త హల్లునకు ద్విత్వంబు బహుళంబుగానగు

3 సూత్రము – ద్విరుక్తంబగు హల్లు పరమగునపుడు ఆచ్చికంబగు దీర్ఘంబునకు హ్రస్వంబగు

వివరణము – ఆ, ఈ, ఏ అను సర్వనామములకు త్రికమని 'పేరు కర్మధారయ సమాసములో ఈ త్రికము

పూర్వపదమైన, పరపదము మొదట అనంయుక్త హల్లు, ఊష్మరేఫేతరము = 'శషనహర' కార తక్కిన హల్లు ఉన్నచో దానికి ద్విత్వము వచ్చును అట్టి ద్విరుక్తమైన హల్లు పరమైనపుడు ఆచ్చికమైన = అచ్చు తెనుగుదైన పదములోని దీర్ఘమునకు హ్రస్వమగును

ఆ + కాలము రెండవ సూత్రముచే - ఆ + క్కాలము - 3 వ సూత్రముచే 'ఆ' హ్రస్వము కాగా అక్కాలము ఇట్లే

ఆ + చోటు అచ్చోటు

ఈ + కాంత - ఇక్కాంత

ఈ + కాలము ఇక్కాలము

ఆ + భంగి - అబ్భంగి

ఈ + ధరణి ఇద్ధరణి

ఈ + ఎడ - ఇక్కడ సంధిలేనిచోట యడాగమము రాగా ఈ + యెడ కాగా 3 వ సూత్రముచే - ఇయ్యెడ

ఏ + అది ఎయ్యది

ఈ + అవి ఇయ్యవి

ఆ + అశ్వము అయ్యశ్వము

ఊష్మరేఫలు పరమైనపుడు రూపము రాదు

ఆ + శరము - ఆ శరము

ఆ + షణ్ముఖుడు ఆ షణ్ముఖుడు

ఆ + నరనము ఆ నరనము

ఆ + హయము - ఆ హయము

ఆ + రాముడు ఆ రాముడు

2 సూత్రము – సమానాధికరణంబగు నుత్తరపదంబు పదంబగున పుడు మూడు శబ్దము డు వర్ణంబునకు లోపంబును, మీది హల్లునకు ద్విత్వంబునగు

వివరణము – ద్విగు సమాసములో మొదటి పదమైన మూడు శబ్దములోని 'డు' లోపించును తరువాత మీది హల్లునకు ద్విత్వమగును అప్పుడు త్రికసంధి 2 వ సూత్రము ద్విరుక్తంబగు హల్లు పరమైనందున అచ్చిక దీర్ఘమైన 'మూ' అను నక్షరము హ్రస్వమగును

మూఁడు + లోకములు మూ + ల్లోకములు ముల్లోకములు
మూఁడు + జగములు మూ + జ్జగములు ముజ్జగములు
మూఁడు + విధములు మూ + ద్విధములు ముద్విధములు
మూడు + కంటి మూ + క్కంటి ముక్కంటి

ఇది బహువ్రీహి సమాసమైనను దీనిలో మూడు శబ్దమునకు కూడ ద్విగు సమాసములో వలెనే హ్రస్వాదులగును

మూడు + త్రోవ ముత్త్రోవ

దుగాగమ సంధి

సూత్రము – యుష్మదస్మదాత్మార్థకంబుల కుత్తర పదంబు పరంబగునపుడు దుగాగమంబు విభాషనగు

వివరణము – షష్ఠీ తత్పురుష సమాసములో నీ యొక్క, మీ యొక్క, నా యొక్క, మా యొక్క, మన యొక్క, తన యొక్క, తమ యొక్క అనునవి పూర్వపదముకాగా ఉత్తరపదమేదైనను యొక్క అను విభక్తి ప్రత్యయము లోపించి, అక్కడ 'దు' అన్నది వికల్పముగా వచ్చును

నీ (యొక్క) చూపు నీ + చూపు నీదుచూపు
మీ (యొక్క) చూపు మీ + చూపు మీదు చూపు
నా (యొక్క) చూపు నా + చూపు నా + చూపు నాదు చూపు

మా (యొక్క) చెలిమి - మా + చెలిమి - మా చెలిమి
మన (యొక్క) సాయము = మన + సాయము మనదు సాయము
తన (యొక్క) రూపము - తన + రూపము తనదు రూపము
తమ (యొక్క) కరుణ తమ + కరుణ - తమదు కరుణ
తన (యొక్క) త్రోవ = తన + త్రోవ తనదు త్రోవ
నా (యొక్క) నేర్పు - నా + నేర్పు నాదు నేర్పు

పఱ్పవర్ణాదేశ సంధి

సూత్రము – కొండొకచో సమాసంబులందు నామ్వాదికనుమ్వా దుల 'ము' వర్ణములకు పఱ్పవర్ణంబులగు

వివరణము – సమాసములలో నాము, పాము, ప్రేము, వేము, ఎమ్మె - అను పదములు పూర్వపదములైన - వాటి 'ము' వర్ణములకు ఖండ బిందు పూర్వక పవర్ణము (ఁప)ను, కనుము, జనుము, మినుము, ఉడుము, ఎనుము, అను పదములలోని 'ము' వర్ణములచే 'ప' వర్ణము నాదేశమగును

నాము + చేను - నాఁపచేను
పాము + ఱేడు పాఁపఱేడు
పాము + జాతి పాఁపజాతి
వేము + కాయ వేఁపకాయ
ఎమ్మె + గూడు ఎంపగూడు
అమ్మ + సెజ్జ - అంపసెజ్జ
అమ్మ + పాది = అంపపాది
ఇనుము + కత్తి - ఇనుపకత్తి
మినుము + గారె మినుపగారె
కనుము + చేను కనుపచేను

కనుము + పులు కనుపపులు (కనుపులుకల గడ్డి దర్భ)
జనుము + చేను - జనుపచేను
వేము + చెట్టు - వేపచెట్టు

ఔపవిభక్తిక సంధి

1 సూత్రము – ఇటి తివర్గము లౌప విభక్తికములు

2 సూత్రము – విభక్తి కాని సమానము కాని పరమైనపుడు ఆగమ, ఆదేశాత్మకముగా ఇటి తివర్గములు వచ్చును

నీచేత + ప్రోవు = నీచేతిప్రోవు
కాలు + దెబ్బ కాలిదెబ్బ
గోరు + తో గోటితో
నోరు + మాట నోటిమాట
కన్ను + బాధ - కంటిబాధ
పల్లు + మెప్పి = పంటిమెప్పి
ఊరు + కిన్ ఊరికిన్
గోయి + మీద - గోతిమీద
నూయి + నీరు నూతినీరు
రోకలి + పోటు రోకటిపోటు
మిన్ను + మీద మింటిమీద
ఇల్లు + పన్ను ఇంటిపన్ను
నేయి + కిన్ నేతికిన్
గొడ్డలి + పెట్టు గొడ్డంటి పెట్టు
త్రాడు + కట్టు త్రాటికట్టు
కాడు + కిన్ కాటికిన్
ఏరు + గట్టు ఏటిగట్టు

పగలు + పూట - పగటిపూట
నూలు + కిన్ నూటికిన్

సమాసములు

సమాసమనగా అర్థవంతములైన విడి పదములను కలిపి ఏర్పడిన ఒకే పదము ఈ సమాసము పదములను బట్టి మూడు రకములు

1 సిద్ధ సమాసము, 2 సాధ్య సమాసము, 3 మిశ్ర సమాసము

సిద్ధసమాసమనగా - సంస్కృత పదముల తెలుగు పదముల సమాసము

రాజభటుడు, వనవాసము రాజభోగము మొ

సాధ్యసమా సమనగా - సంస్కృత పదములను తెలుగు పదము లుగా మార్చిన తరువాత వాటితో చేయు సమాసము

రాజభటుడు, వనమున వాసము, రాజుల భోగము మొ

మిశ్ర సమాసమనగా తెనుగు పదముగా మార్చిన సంస్కృత పదమున అచ్చు తెనుగు పదమును కలిపిన సమాసము

హంసనడక, రాజారీవి, నిండు మనసు, బ్రహ్మవ్రాత మొ

కేవల సంస్కృత పదములలో వలెనే కేవలము తెనుగు పదములతో జరిగిన సమాసములున్నవి వానికి ఆచ్చిక సమాసమని పేరు

కంటిచూపు, ముమ్మారు, కమ్మని కల, చిగురుగేలు మొ

కావున ఈ సమాసముల విషయము పరిపూర్తిగా తెలియవలెనన్న ముందా పదములు సంస్కృతములోనివో, తెలుగువో తెలియవలెను

అది కష్టసాధ్యము కాన ఆ విషయమును వదలి, అవే సమాసములో తెలియ ప్రయత్నించుట మంచిది

ఇది పదముల ధర్మమును బట్టి చేసిన విభాగము

ఇక అర్థ భేదమును బట్టి సమాసములు 6 రకములు

1 తత్పురుషము, 2 కర్మధారయము, 3 ద్విగువు, 4 ద్వంద్వము, 5 బహువ్రీహి, 6 అవ్యయీభావము

1 తత్పురుష సమాసము

సమాసములలో సాధారణముగా మధ్యలోని విభక్తి ప్రత్యయము లోపించును సమాసాంత పదమునకే విభక్తి ప్రత్యయముండును ఉత్తర పదార్థ ప్రధానము అనగా కనీసము రెండు పదములతో గాని సమాన మేర్పడదుకదా అందు మొదటి పదమును పూర్వపదమని, రెండవ పదమును ఉత్తర పదమని అందురు ఆ ఉత్తర పదము యొక్క అర్థము దీనిలో ప్రధానము ఎట్లనగా రాజభటుడు కావలికాయును కావలికాయువాడు రాజా? భటుడా? భటుడే కాని రాజు కాదుకదా రాజభటుడన్న సమాసములో భటుడన్నది ఉత్తర పదమైనది కనుక దాని అర్థము ప్రధానము కనుక ఇది ఉత్తర ప్రధానమని చెప్పబడును

తత్పురుషము 8 రకములు -

1 ప్రథమా తత్పురుష, 2 ద్వితీయా తత్పురుష, 3 తృతీయా తత్పురుష, 4 చతుర్థీ తత్పురుష, 5 పంచమీ తత్పురుష, 6 షష్ఠీ తత్పురుష, 7 సప్తమీ తత్పురుష, 8 నఞ్ తత్పురుష,

అనగా ప్రథమాది విభక్తులతో 7 రకములు + నఞన్ను - వెరశి 8 రకములు

సూచన సమానమును అడిగినపుడు విగ్రహ వాక్యమును వ్రాయవలెను విగ్రహ వాక్యమనగా ఆ సమానము యొక్క అర్థమే 'అర్థవత్సమానః' అని అర్థమెట్లుండునో సమానమట్లుండును ఎక్కడోగాని భేదముండదు కావున అర్థమెరిగి సమాన నిర్ణయము చేయవలెను

1 ప్రథమా తత్పురుష సమాసము -

ఇందు మొదటి పదము ప్రథమా విభక్తిలో ఉండును

సమానము — విగ్రహవాక్యము
పూర్వకాయము — కాయము యొక్క పూర్వభాగము
ఉత్తరకాయము — కాయము యొక్క ఉత్తరభాగము
అర్ధపిప్పలి — పిప్పలిలో నగము
అర్ధయోజనము — యోజనము యొక్క అర్ధము
మధ్యాహ్నము — అహ్నము (దినము) యొక్క మధ్యము
అర్ధరాజ్యము — రాజ్యము యొక్క అర్ధము
పెడతల — తల యొక్క పెడ
మొత్తము మీద ఈ సమానములు తక్కువ
మధ్యందినము — దినము యొక్క మధ్యభాగము, అపరాహ్ణము

2 ద్వితీయా తత్పురుష సమాసములు -

ఇందు పూర్వపదము ద్వితీయా విభక్తిలో ఉండును
శశిధరుడు — శశిని (చంద్రుని) ధరించినవాడు
కృష్ణాశితుడు — కృష్ణుని ఆశ్రయించినవాడు

అన్నబుభుక్షువు — అన్నమును గోరినవాడు
న్యాయార్థి — న్యాయమును కోరువాడు
వీణాధరుడు — వీణను ధరించినవాడు
చక్రధరుడు — చక్రమును ధరించినవాడు

3 తృతీయా తత్పురుష సమాసములు –

ఇందులో పూర్వపదము తృతీయా విభక్తిలో ఉండును
శ్రీయుతుడు — శ్రీతో కూడినవాడు
ధర్మయుతము — ధర్మముతో కూడినది
ధూళిధూసరితము — ధూళిచే ధూసరితము
సంచార భయదము — సంచారముచే భయము నిచ్చునది
తనూజ విరహిత — తనూతులచే రహితమైనది
వియోగ దుఃఖితుడు — వియోగముచే దు ఖితుడు
వాక్పతి నిభుడు — వాక్పతితో సమమైనవాడు
కనకస్నానము — కనకముతో స్నానము
దేవతా సేవ్యమానుడు — దేవతలచే సేవ్యమానుడు
కౌశలాధ్యుడు — కౌశలముతో పూర్ణుడు
పతగరాజాధిరోహణోద్భాసి — పతగరాజాధిరోహణముచే ప్రకాశించువాడు
జనహీనము — జనులచే హీనము
వర్షశూన్యము — వర్షముచే శూన్యము
పరమేశ్వర ప్రణీతము — పరమేశ్వరునిచే ప్రణీతము
విచార విదూరుడు — విచారముచే దూరమైనవాడు
లజ్జావిరహితుడు — లజ్జచే రహితుడు
మోహాంధుడు — మోహముచే అంధుడు
సుహృత్సమేతుడు — స్నేహితులతో కూడినవాడు

బల గర్వితుడు — బలముచే గర్వితుడు
సహదేవోపనీతము — సహదేవునిచే తేబడినది
జ్ఞానవృద్ధుడు — జ్ఞానముచే వృద్ధుడు
గుణవృద్ధుడు — గుణముచే వృద్ధుడు
జననిందితము — జనులచే నిందింపబడినది
వీరగుప్తము — వీరులచే రక్షింపబడినది

4 చతుర్థీ తత్పురుష సమాసము -

ఇందులో పూర్వపదము చతుర్థీ విభక్తిలో ఉండును
గోసుఖము — గోవులకొఱకు సుఖము
భూతబలి — భూతములకొరకు బలి
కుండలాష్టాపదము — కుండలముల కొరకు బంగారము
యూపదారువు — యూపముకొఱకు కర్ర

5 పంచమీ తత్పురుష సమాసము -

ఇందులో పూర్వపదము పంచమీ విభక్తిలో ఉండును
చోరభీతుడు — చోరులవలన భీతుడు
వృక్షపతితుడు — చెట్టునుండి పడినవాడు
ధర్మచ్యుతుడు — ధర్మమునుండి జారినవాడు
శ్రమవ్యధ — శ్రమమువలన వ్యధ
శని దోషము — శనివలన దోషము
రుజావిషాదము — రోగమువలన విషాదము
లోకోత్తరుడు — లోకముకంటె గొప్పవాడు
చేతనేతరము — చేతనముకన్న ఇతరమైనది

6 షష్ఠీ తత్పురుష సమాసము -

ఇందు పూర్వపదము షష్ఠీ విభక్తిలో ఉండును

భూతలేశుడు — భూతలమునకు ఈశుడు
గుణరాశి — గుణములయొక్క సమూహము
రోదసీ కుహరము — రోదసియొక్క కుహరము
కలహబంధుడు — కలహమునకు బంధువు
మురవైరి — మురునకు వైరి
అపరాధశతము — అపరాధములయొక్క శతము
రాజచక్రము — రాజులయొక్క ఫలము
భూనాధుడు — భూమికి నాధుడు
అవనీనాధులు — అవనికి నాధులు
పూజార్హుడు — పూజకు అర్హుడు
వాఙ్పారుష్యము — వాక్కు యొక్క పారుష్యము
జగదాధారుడు — జగత్తున కాధారుడు
పుణ్య సమృద్ధి — పుణ్యముయొక్క సమృద్ధి
ధర్మమార్గము — ధర్మము యొక్క మార్గము
తపోవృత్తి — తపస్సు యొక్క వృత్తి
ధర్మశిక్ష — ధర్మము యొక్క శిక్ష
సేనాపతి — సేనకుపతి
అన్యకీర్తనము — అన్యులయొక్క కీర్తనము
ఆర్య వృత్తములు — ఆర్యుల వృత్తములు
దానయోగ్యుడు — దానమునకు యోగ్యుడు
పురోపవనము — పురము యొక్క ఉపవనము
నోముపంట — నోము యొక్క పంట
తపఃఫలము — తపస్సు యొక్క ఫలము
సిరివిందు — సిరికివిందు

భూవలయము — భూమి యొక్క వలయము
పాదకమల సేవ — పాదకమలముయొక్క సేవ
మాధవుడు — లక్ష్మికి భర్త
రాజవీధి — రాజుయొక్క వీధి
సురరాజు — సురులకు రాజు
మన్మధబాణము — మన్మధుని బాణము
భూభాగము — భూమియొక్క భాగము
కుముదాప్తుడు — కుముదములకు ఆప్తుడు
జముదెన — యముని యొక్క దిక్కు
నృపసభ — రాజు యొక్క సభ
కుంభినీపతి — కుంభినియొక్క పతి
పదబంధము — పదము యొక్క బంధము
కచభారము — కచముయొక్క భారము
ఈగిపన — దానముయొక్క గొప్పతనము
శ్రుతుల పెంపు — శ్రుతులయొక్క అభివృద్ధి
కౌశలాధ్యుడు — కౌశలము యొక్క పూర్ణుడు

7 సప్తమీ తత్పురుష సమాసము -

ఇందులో పూర్వపదము సప్తమీ విభక్తిలో ఉండును
శీల దుర్గములు — శీలమందలి దుర్గములు
పురవీధి — పురమందలి వీధి
భూప్రజ — భూమియందలి ప్రజ
వనవాసము — వనమందు వాసము
పురుషోత్తముడు — పురుషులందు ఉత్తముడు
నిగమాంతసూక్తులు — నిగమాంతమందు ఉత్తముడు
కమలవాసిని — కమలమందు నివసించునది

వ్యాపార పారీణుడు — వ్యాపారమందు పారీణుడు
తచ్చతురులు — దానియందు చతురులు
మైపూత — శరీరమందు పూత
సంగీత చాతుర్యము — సంగీతమందు చాతుర్యము
ప్రావీణ్యధురీణుడు — ప్రావీణ్యమున ధురీణుడు
ముఖప్రవేశము — ముఖమందు ప్రవేశము
కవితా చమత్కారము — కవితయందు చమత్కారము
భక్తవత్సలుడు — భక్తులందు వత్సలుడు
కవితా సమయము — కవిత్వమందు నియమము
నిటల నేత్రము — మొగమందు నేత్రము
కవితాభిమానము — కవితయందభిమానము
ధీరతాసింధుడు — ధీరత్వమందు సింధుడు
ఆహవజితులు — ఆహవమందు జితులు
భూజనులు — భూమియందు జనులు
కర్ణశూలములు — కర్ణమందు శూలములు

8 నఞ్ తత్పురుష సమాసము –

ఇందు వ్యతిరేకమును తెలుపు 'న' అను పదము పూర్వపదముగా ఉండును ఇది హల్లు పరమైనపుడు 'అ' గాను, అచ్చు పరమగునపుడు 'అన్' గాను మారును

అభేద్యము న + భేద్యము భేద్యము కానిది
అకారణము న + కారణము కారణము కానిది
అన్యాయము న + న్యాయము న్యాయము కానిది
అపూర్వము న + పూర్వపు పూర్వము కానిది
అవివేకము న + వివేకము వివేకము కానిది
అనర్హుడు న + అర్హుడు అర్హుడు కానివాడు

అధర్మము న + ధర్మము - ధర్మము కానిది
అచంచలము - న + చంచలము = చంచలము కానిది
అనృతము న + ఋతము = సత్యము కానిది
అనిష్టము న + ఇష్టము ఇష్టము కానిది
అశుచి న + శుచి - శుచి కానిది
అనుచితము - న + ఉచితము ఉచితము కానిది
అనవసరము న + అవసరము అవసరము కానిది
అనుదాత్తము - న + ఉదాత్తము = ఉదాత్తము కానిది
అవధ్యుడు న + వధ్యుడు వధ్యుడు కానివాడు

కర్మధారయ సమాసము

విశేషణ విశేష్యముల సమాసము కర్మధారయము

1 విశేషణ పూర్వపద కర్మధారయము, 2 విశేషణ ఉత్తర పదము, 3 విశేషణోభయపదము, 4 ఉపమాన పూర్వపదము, 5 ఉపమానోత్తర పదము, 6 సంభావనా పూర్వపదము, 7 అవధారణా పూర్వపదము

1 విశేషణ పూర్వ పద కర్మధారయ సమాసము

ఇందులో విశేషణము పూర్వపదముగాను, విశేష్యము ఉత్తర పదముగాను ఉండును

మధురగీతి మధురమైన [illegible]
దివ్యశక్తి దివ్యమైన శక్తి
ప్రియవచనము ప్రియమైన వచనము
ఘోరాహవము ఘోరమైన ఆహ్వానము

[illegible] 500 044

సద్గుణములు మంచినైన గుణములు
సమస్త వాఙ్మయము సమస్తమైన వాఙ్మయము
అమలద్యుతి అమలమైన ద్యుతి
అరుణద్యుతి అరుణ ద్యుతి
మహోద్యానము గొప్పదైన ఉద్యానము
శుభలాజములు శుభమైన లాజములు
వాలుగనులు వాలైన కన్నులు
పేరోలగము పెద్దసభ
పెద్దకాలము - పెద్దదైన కాలము
దివ్యకాంతి దివ్యమైన కాంతి
అనుకూలకాలము అనుకూలమైన కాలము

2 విశేషణోత్తరపద కర్మధారయ సమాసము -

ఇందు విశేషణము ఉత్తర పదముగా ఉండును
కపోతవృద్ధము వృద్ధమైన కపోతము
కుమారోత్తములు ఉత్తములైన కుమారులు
పురుషోత్తముడు ఉత్తముడైన పురుషుడు
కుట్టితమ్ములు తమ్ములైన కుట్టులు

3 విశేషణోభయపద కర్మధారయ సమాసము -

ఇందు పూర్వ ఉత్తర పదములు రెండును విశేషణములే అయి యుండును

విశిష్టారాధ్యులు విశిష్టులు ఆరాధ్యులును
ధౌతశుభ్రములు ధౌతములు శుభ్రములును
సరస గంభీరము సరసము - గంభీరమును
మృదుమధురము మృదువు - మధురమును
ధీరోదాత్తుడు ధీరుడు ఉదాత్తుడును

4 ఉపమాన పూర్వ పద కర్మధారయ సమాసము - -

ఇందు ఉపమాన వాచకము పూర్వపదముగాను, ఉపమేయ పదము ఉత్తరపదముగాను ఉండును

చిగురుగేలు చిగురు వంటి చెయ్యి
ఘనశ్యాముడు మేఘమువలె శ్యాముడు
తేనెమాట తేనెవంటి మాట
సుధామధురము అమృతమువలె మధురమైనది
ఇందు సుందరుడు చంద్రునివలె సుందరుడు
జూంటిమోవి - తేనెవంటి మోవి

5 ఉపమానోత్తర కర్మధారయ సమాసము -

ఇందు ఉపమాన పదము ఉత్తరపదముగాను, ఉపమేయ పదము పూర్వపదముగాను వుండును

రసాలదండము దండమువంటి రసాలము
పదాబ్జములు తామరలవంటి పదములు
ముఖచంద్రుడు చంద్రునివంటి ముఖము
బాహుదండము దండమువంటి బాహువు
ఊరుస్తంభములు స్తంభమువంటి ఊరువు
బాహులతలు లతలవంటి బాహువులు
దరహాస చంద్రికలు వెన్నెల వంటి చిరునవ్వులు
కనుదామరలు తామరల వంటి కన్నులు
తనూలత లతవంటి శరీరము
ముఖపద్మము పద్మము వంటి ముఖము
చరణకమలములు కమలములవంటి చరణముల

6 రూపక సమాసము లేదా అవధారణా పూర్వపద కర్మధారయ సమాసము –

ఇందు రూపకాలంకారము వ్యక్తమగును కాన దీనికి రూపక సమాసమనియు పేరు 'అనెడు' అను పదముతో పోలిక కలిగిన రెండు వస్తువులకు భేదము చెప్పబడును

గానకళాసంపద గానకళయనెడు సంపద
శైవసంవిత్కాసారము శైవవిజ్ఞానమనెడు కాసారము
తురంగమతరంగములు తురంగములనెడు తరంగములు
సైనిక మత్స్యములు సైనికులనెడు మత్స్యములు
ముఖచంద్రుడు - ముఖమనెడు చంద్రుడు
రాజసింహము రాజనెడు సింహము
కుమారగజము కుమారుడనెడు గజము
సంసారసాగరము - సంసారమనెడు సాగరము
విద్యాధనము విద్యయను ధనము
అజ్ఞానాంధకారము అజ్ఞానమను అంధకారము
విజ్ఞానదీపిక - విజ్ఞానమును దీపము

7. సంభావనా పూర్వపద కర్మధారయము –

దీనిలో పూర్వపదము సంజ్ఞానామవాచకమును, ఉత్తరప దము జాతి నామవాచకమును అయి యుండును పూర్వపదము పేరు అని యర్థము

రమారమణి — రమయనెడి రమణి
ద్వారకాపురి — ద్వారకయను పురి
రైవతకాద్రి — రైవతకమను అద్రి

మధురానగరము — మధుర అను నగరము
కుష్ఠువ్యాధి — కుష్ఠు యను వ్యాధి
కైలాసశైలము — కైలాసనమను శైలము
మలయాచలము — మలయమను అచలము
సహ్యాద్రి — సహ్యమను అద్రి
తోరణ దుర్గము — తోరణయమను దుర్గము
వటవృక్షము — వటమను వృక్షము
రామాయణ కావ్యము — రామాయణమను కావ్యము

ద్విగు సమాసము

విశేషణ పూర్వపదమే ఆ విశేషణము సంఖ్యను తెల్పునదైనచో ద్విగువనబడును

ముల్లోకములు — మూడైన లోకములు
నల్దిక్కులు — నాలుగైన దిక్కులు
దశదిశలు — పది దిక్కులు
పంచామృతములు — అయిదు అమృతములు
సప్తర్షులు — ఏడుగురైన ఋషులు
పంచ కావ్యములు — అయిదు కావ్యములు
చతుర్దశవిద్యలు — పదునాలుగైన విద్యలు
షట్చక్రవర్తులు — ఆరైన చక్రవర్తులు
పంచపాండవులు — అయిదుగురైన పాండవులు
చతుర్దశభువనములు — పదునాలుగైన భువనములు
నలుచక్కియలు — నాలుగైన దిక్కులు
నలుమూలలు — నాలుగైన మూలలు

ద్వంద్వ సమాసము

ఇది ఉభయ పదార్థ ప్రధానము ఇందు రెండు పదములును ప్రథమావిభక్తిలో ఉండును

రామకేశవులు — రాముడు - కేశవుడును
రామకృష్ణులు — రాముడు కృష్ణుడును
బ్రహ్మవిష్ణుమహేశ్వరులు — బ్రహ్మ, విష్ణువు, మహేశ్వరుడును
మనోవాక్కాయకర్మలు — మనస్సు, వాక్కు, కాయము, కర్మయును
వాక్పాణిపాదపాయూపస్థలు — వాక్కు, పాణి, దము, పాయువు, ఉపస్థయు
త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణములు — త్వక్కు, చక్షస్సు, శ్రోత్రము, జిహ్వ, ఘ్రుణమును
అన్నపానములు — అన్నము, పానమును
సీతారాములు — సీత రాముడును
ఔగాములు — అవుట కాకపోవుడ
పంగ్వంధులు — పంగమ - అంధడును (కుంటి గ్రుడ్డియు)
చీము రక్తములు — చీము రక్తమును
ధర్మాధర్మములు — ధర్మము, అధర్మమును
కర్ణశల్యులు — కర్ణుడు, శల్యుడును
భీమార్జునులు — భీముడు, అర్జునుడును
తల్లిదండ్రులు — తల్లియు, తండ్రియును
తాతతండ్రులు — తాతయు, తండ్రియును

బహువ్రీహి సమాసము

ఇది అన్యపదార్థ ప్రధానము అనగా సమాసములో ఉన్న పదముల అర్థముకాక మరొక పదముయొక్క అర్థము ప్రధానముగా కలది ఇందు కలవాడు, కలది లేదా లేనివాడు, లేనిది అనునర్థము వచ్చును

ముక్కంటి — మూడు కన్నులు కలవాడు
కలువకంటి — కలువలవంటి కన్నులు కలది
చంద్రముఖి — చంద్రునివంటి ముఖము కలది
అనంతుడు — అంతము లేనివాడు
నిర్భయుడు — భయము లేనివాడు
గుణమండనుడు — గుణమే మండనముగా కలవాడు
అవివేకి — వివేకము లేనివాడు
వివశాత్ముడు — వివశమైన ఆత్మకలవాడు
గతానువు — గతమైన అనువుకలవాడు
దళితచేతస్కులు — దళితమైన అనువులుకలవాడు
భూజాని — భూమి భార్యగా కలవాడు
వేత్ర హస్తుడు — వేత్రము హస్తమందు కలవాడు
పుండరీకాక్షుడు — పుండరీకములవంటి కన్నులు కలవాడు
నిటలాక్షుడు — నిటలమున కన్ను కలవాడు
అబల — బలములేనిది
రాజానన — చంద్రునివంటి ముఖముకలది
దామోదరుడు — దానము ఉదరమున కలవాడు
సుందరమూర్తి — సుందరమైన మూర్తి కలవాడు
శీతాంశువు — చల్లని కిరణములు కలవాడు
గతగౌరవుడు — గౌరవము లేనివాడు
అబ్జనాభుడు — పద్మము నాభియందు కలవాడు
మహాత్ముడు — గొప్ప మనస్సు కలవారు

అవ్యయీభావ సమాసము

ఇందు మొదటి పదము అవ్యయము దానితో కలిసిన రెండవ పదముతో కలిసిన సమాసము అవ్యయమగును లింగవిభక్తి వచనములు

లేనిది

యథేచ్ఛ — ఇచ్ఛ ననుసరించి
యథాశక్తి — శక్తిని మించక
ప్రతిదినము — దినము దినము
ప్రత్యేకము — ఒక్కొక్కనికి
యథాతథము — ఉన్నదున్నట్లు
యథాలాభము — దొరికినది దొరికినట్లు
యథావిధి — విధి నతిక్రమింపక

పద్యముల నియమమును తెల్పునది ఛందస్సు తెనుగులో కొన్ని ఛందస్సులున్నవి సంస్కృతములోనివి కొన్ని వచ్చినవి శార్దూల విక్రీడితము, శిఖరిణి, మాలిని, స్రగ్ధరమున్నగునవి గణములు రెండు రకములు నైసర్గిక గణములు, అనియత గణములు నైసర్గిక గణములకు మూడేసి అక్షరము లుండును అనియత గణములలో రెండు, మూడు, నాల్గు, అయిదు గణములుండును

నైసర్గిక గణములు –

అక్షరములు రెండు రకములు గురువులు, లఘువులు అవి ఒక్క హ్రస్వ అక్షరమును (అకారమును) ఉచ్చరించు కాలమును ఒక మాత్రకాలమందురు లఘువున కొకమాత్ర కాలము, గురువునకు రెండు మాత్రల కాలము

గురువులు –

1 దీర్ఘములు – ఆ, ఈ, ఊ, ఋ, ఏ, ఐ, ఓ, ఔ లు ఇవి ఉన్న హల్లులు కా కీ కూ కృ కే కై కో కౌ లు మొ

2 సున్నలున్నవి – అం, కం, కిం, కుం, కూం, ఇత్యాది

3 విసర్గలున్నవి – అః, కః, పః, దుః, ఇత్యాది

U I

4 సంయుక్తాక్షరమునకు వెనుకనున్నవి – భక్త

గురువునకు 'U అని, లఘువునకు 'I'అని గుర్తు

సంయుక్తాక్షరమునకు వెనుకదే గురువగును కాని సంయుక్తాక్ష రము కాదు దానికి పై చెప్పిన 1,2,3 లక్షణములున్న యెడల గురువగును

తక్కినవి లఘువులు

మూడేసి అక్షరములతో గణము లేర్పడును

మొదట, మధ్యన, చివర గురువులున్న భ, జ, న, గణములగును

మొదట, మధ్యన, చివర, లఘువులున్న య,ర,త గణము అగును

మూడును గురువులైన మగణము

మూడును లఘువులైన నగణము

ఉదా – U I I

రాముడు - ఇది భగణము

I U I

సుజాత జగణము

I I U
మనసా నగణము
I U U
నరేలే యగణము
U I U
అందుకో రగణము
U U I
మానంబు తగణము
U U U
రామారా మగణము
I I I
వినుము నగణము

పైన చెప్పిన నైసర్గిక గణములతో కూడినవి వృత్తములు అవి

1 ఉత్పలమాల

దీనిలో భ, ర, న, భ, భ, ర, ల గ గణములుండును

వీటిలో యతి యని యుండును యతి అనగా విరామస్థానము ఊరక విశ్రాంతి స్థానమేకాదు, ఆ విశ్రాంతి స్థానమున ఉన్న అక్షరమునకు పాదాదిన ఉన్న అక్షరమునకు పాదాదిన ఉన్న అక్షరమునకు మైత్రి యుండును ఆ రీతిగా ఉత్పలమాలలో 10 వ అక్షరము లేదా తొమ్మిదవ అక్షరము మీద యతి

దీని లక్షణము. –

భాను సమాన విస్ఫురన భార లగంబులగూడి మిశ్రమ స్థానమునందు పద్మజయుతంబుగ నుత్పలమాలయై చనున్

ఇంకొకటి - వీటిలో ప్రతిపాదమున రెండవ అక్షరము దీనినే ప్రాస అందురు, ఒకటే అయి యుండవలెను

భ	ర	న	భ	భ	ర	లగ
U ı ı	U ı U	ı ı ı	U ı ı	U ı ı	U ı U	ı U
రాజకు	లైకభూ	షణుడు	రాజమ	నోహరు	డన్యరా	జతే

ముందుగా గురు లఘు విభాగము చేసి, తర్వాత మూడేసి అక్షరములను విడదీసి, అవే గణములో నిర్ణయించవలెను పాదాది 'రా' కును 10 వ అక్షరమైన 'రా' కును మైత్రి యున్నది కనుక యతి యున్నది ప్రాస యున్నది

ముందు చెప్పబోవు పద్యములలో కూడా ఈ లక్షణము చూచుకోవలెను

U ı ı	U ı U	ı ı ı	U ı ı	U ı ı	U ı U	ı U
జోజయ	శాలిశౌ	ర్యుడువి	శుద్ధయ	శశ్మర	దిందుచం	ద్రికా
U ı ı	U ı U	ı ı ı	U ı ı	U ı ı	U ı U	ı U
రాజిత	సర్వలో	కుడుప	రాజిత	భూరిభు	జాక్పపా	ణధా
U ı ı	U ı U	ı ı ı	U ı ı	U ı ı	U ı U	ı U
రాజల	శాంతశా	త్రవప	రాగుడు	రాజమ	హేంద్రుడున్నతిన్	

వీటి అన్నిటిలోను గణము లొక్కటే కాన ఇది సమవృత్తము చివరన ''తిన్'' అన్నది గురువు ఇది గమనింపవలెను

2 చంపకమాల

లక్షణము –

న జ భ జ జ జ్ర రేఫల బెనంగి దశాయతితోడ గూడినన్
ద్రిజగ దభీష్టదా బుధనిధీ వినుచంపకమాలయై చనున్

'న, జ, భ, జ, జ, జ, ర' గణములు

11 వ అక్షరము — లేదా పది అక్షరముల మీద యతి

ప్రాస నియమము కలదు

న	జ	భ	జ	జ	జ	ర
III	IUI	UII	IUI	IUI	IUI	UIU
అమలి	నతార	కాసము	దయంబు	లనెన్న	నుసర్వ	వేదశా
III	IUI	UII	IUI	IUI	IUI	UIU
స్త్రముల	యశేష	పారము	ముదంబు	నబొంద	నుబుద్ధి	బాహువి
III	IUI	UII	IUI	IUI	IUI	UIU
క్రమము	నదుర్గ	మార్థీజ	లగౌర	వభార	తభార	తీనము
III	IUI	UII	IUI	IUI	IUI	UIU
ద్రముద	ఆయంగ	నీదను	విధాతృ	నకైన	నునేర	మోలునే

ఇందులో 2, 3 పాదముల చివర ''ని, క్ర'' అని ''నముద్ర'' అని తర్వాతి పాదాదిలో ఉన్న సంయుక్తాక్షరమును బట్టి 'వి, ము' లు గురువులైనవి ''తృ'' లఘువు, ఇది గుణితములో ''ము''కారము కలిసినదేగాని సంయుక్తాక్షరము కాదు

3 శార్దూల విక్రీడితము

లక్షణము –

సారాచార విశారదాయిన యతిన్ శార్దూల విక్రీడితా
కారంబై మనజమ్ములిమ్ము గనతాగ ప్రాప్తమై చెల్వగన్
''మ న జ న త త గ'' గణములు

13 వ అక్షరము - లేదా 12 అక్షరముల మీద యతి ప్రాస నియమము కలదు

మ	న	జ	న	త	త	గ
U U U	I I U	I U I	I I U	U U I	U U I	U
పాతాళై	కనికే	తనాంత	రమునం	బర్వెంద	దశ్వాభి	ల
U U U	I I U	I U I	I I U	U U I	U U I	U
స్రోతోమా	ర్గవిని	ర్గతోగ్ర	దహనా	ర్చుల్‌పన్న	గవ్రాత	ముల్
U I U	I I U	I U I	I I U	U U I	U U I	U
భీతిల్లెన్	భుజగా	ధినాధు	మనమున్	ఖేదిల్లె	గల్సాంత	నం
U U U	I I U	I U I	I I U	U U I	U U I	U
జాతప్రో	ద్భతబా	డబాన	లశిఖా	శంకాధి	కాతంక	మై

మత్తేభ విక్రీడితము

లక్షణము –

స్మయదూరా విలసత్ర యోదశయతిన్ మత్తేభవిక్రీడితా
హ్యయమయ్యెన్ సభరంబులన్ సమయవ వ్రాతంబులంగూడ
గాన్

''న, భ, ర, న, మ, య, వ'' గణములు

14 వ అక్షరము లేదా 13 అక్షరముల మీద యతి ప్రాస నియమము కలదు

న	భ	ర	న	మ	య	లగ
I I U	U I I	U I U	I I I	U U U	I U U	I U
ఇవియే	నున్‌నత	తంబునా	యెడగ	రంబిష్ట	బులైయుం	బా
I I U	U I I	U I U	I I I	U U U	I U U	I U
యామభూ	దేవకు	లాభిత	ర్పణమ	హీయ ప్రీ	తియున్‌భా	రత
I I U	U I I	U I U	I I I	U U U	I U U	I U
శ్రవణా	నక్తియు	భార్యతీ	పతిప	దాబ్జధ్యా	నపూజా	మహో
I I U	U I I	U I U	I I I	U U U	I U U	I U
త్సవమున్	నంతత	దానశీ	లతయ	శాశ్వత్సా	ధుసాంగ	త్యమున్

ఉత్పలమాల, చంపకమాలలు, శార్దూల మత్తేభములు మొదటి అక్షరమును - 1 గురువును 2 లఘువులుగా గాని, 2 లఘువులను 1 గురువుగా గాని మార్చిన - తక్కిన పాదమంతము ఒకే రకముగా ఉండును అందుచేతనే శతకములలో ఒకే మకుటముతో రెండు రకముల వృత్తములను వాడినారు

''భద్రగిరి దాశరధీ కరుణా పయోనిధీ'' అన్న మకుటముతో ఉత్పలమాల, చంపకమాలలను దాశరధీ శతకమునను, ''శ్రీకాళహస్తీ శ్వరా'' అన్న మకుటముతో శార్దూల, మత్తేభములను శ్రీకాళహస్తీశ్వర శతకములోను వాడియున్నారు

మత్తకోకిల -

లక్షణము -

శ్రావణా భరణాంకవిన్నన జాభరేఫల దిగ్వి రా
మావహంబుగ మత్తకోకిల యండ్రు దీని కవీశ్వరుల్''
ఇందు - 'ర, న, జ, జ, భర' గణములుండును
11 వ అక్షరము యతి, ప్రాస నియమమున్నది

ర	న	జ	జ	భ	ర
U I U	I I U	I U I	I U I	U I I	U I U
నీ వెఱుం	గనితీ	ర్థముల్ ధ	రణీత	రంబున	లేవున
U I U	I I U	I U I	I U I	U I I	U I U
ద్భావమొ	ప్పగజె	ప్పుదైవ	తతాప	స్తోతమ	తీర్థయా
U I U	I I U	I U I	I U I	U I I	U I U
త్రావిధా	నముద	క్షవాటి	కధాక్ర	మంబును	నత్తగో
U I U	I I U	I U I	I U I	U I I	U I U
దావరి	ప్రధమం	బుభీమ	నదాశి	వోద్భవు	లీలయున్

ప్రౌధ్వీ వృత్తము

లక్షణము

త్రయోదశయతిన్ గృతిన్ జసజసల్ జతం బైయవల్
దయా జలనిధీ జెలంగు విను పృధ్వీధాత్రిన్ దగన్
దీనిలో జస జస యవ గణములు (వ లగ)
14 వ అక్షరము యతి, ప్రాస నియమమున్నది

U U U U I U U I I I I I I U U
మ ర భ న య
ఖడ్గిన్ జెండాడు మ్రాకుల్క వుగిటి కొందుల్

మ య
I U U I U U
కత్తినొక్కొ క్కఘాతం

U U U U I U U I I I I I I U U
బ్రొద్దామ ప్రొఢివా తాద్భుత గతిబ ఱచున్

U I U U I U U
భూమి జవ్వాడ గాని

U U U U I U U I I I I I I U U
ట్లద్దేవీ నందనుం డత్యను పమబ లుడైమొవ

I U U I U U
నారంభ వేళన్

మహాస్రగ్ధరావృత్త లక్షణము -

లనదుద్యత్కీర్తి వల్లీ లలిత గుణగణాలంకృతారిగా సతాన సన్మనరాగంబుల్ మహాస్రగ్ధరకు వసుముని స్థాన విశ్రాంతి యొప్పున్

ఇందులో 'స త త న స ర ర గ' గణములు

9, 10 అక్షరములు యతులు
ప్రాస నియమమున్నది

జ	న	జ	న	య	లగ
।U।	।।U	।U।	।।U	।UU	।U
సుధీమ	ధురవా	క్సుధాసు	ముఖనా	గమాంబా	సుతా
।U।	।।U	।U।	।।U	।UU	।U
మధుప్ర	సవసా	యకస్మ	యనిరా	మరమ్యా	కృతీ
।U।	।।U	।U।	।।U	।UU	।U
దధీచ	విధుకా	మధుగ్ధ	నదదు	గ్దసింధు	ప్రధా
।U।	।।U	।U।	।।U	।UU	।U
నధీర	ణిపరా	యణోజ్జ్వ	లవదా	నతాలం	కృతా

స్రగ్ధరావృత్తము

లక్షణము –

శ్రీ మన్మార్తీ మకారాశ్రితర భనయయా సేవ్యమై సానుమద్వి
శ్రామంబున్‌సానుమద్విశ్రమమునమరగాస్రగ్ధరావృత్తమయ్యెన్
ఇందు 'మ, ర, భ, న, య, య, య,' గణములుండును
8,15, అక్షరములు యతులు రెండు యతులుండును)

మ	ర	భ	న	య
UUU	U।U	U।।	।।।	।UU
గ్రుద్దున్	గోత్రాచ	లంబుల్	గులగు	లయిపో

య	య
।U	U ।UU
గోత్రముల్	గ్రుద్దులీలన్

న	త	త	న	న
I I U	U U I	U U I	I I I	I I U
ఎకరా	లన్‌మండు	వాసాహి	ణములు	గల భ
ర	ర	గ		
U I U	U I U	U		
ద్రేభసం	దోహవా	హ		
I I U	U U I	U U I	I I I	I I U
ప్రకరం	బుంగొంచు	దత్తత్ర్ప	నభువు	లువనుపన్
U I U	U I U	U		
రాయణా	రుల్‌విలో	కో		
I I U	U U I	U U I	I I I	I I U
త్పకులై	నిత్యంబు	శ్రీకృష్ణు	నియవ	నరముల్
U I U	U I U	U		
చూతరం	దంద	కొల్వం		
I I U	U U I	U U I	I I I	I I U
దకయా	ప్రత్యూష	మా నంధ్య	ముపని	వజిత
U I U	U I U	U		
న్మందిరా	ళింద	భూమిన్		

భుజంగ ప్రయాత లక్షణము -

జగద్గీత కీర్తి భుజంగ ప్రయాతంబగున్
రేచనా యద్వయ ద్వంద్వమైనన్,
ఇందు య య య య (4 యగణములు)
శివ అక్షరము యతి ప్రాస నియమ మున్నది

య	య	య	య
।UU	।UU	।UU	।UU
ప్రభూత్కా	ర్యసామం	తరక్ష	ధురీణా
।UU	।UU	।UU	।UU
విధూత్తం	ససేవా	ప్రవృత్తాం	తరంగా
।UU	।UU	।UU	।UU
మధూళ	మధూళ	రమాధు	ర్యవాక్యా
।UU	।UU	।UU	।UU
బుధారా	ధనాసా	రభోజా	వతారా

తోటకవృత్త లక్షణము –

తుదిదాకా సకార చతుష్కంబుగా
విదితంబుగ దోటకవృత్తమగున్
ఇందు నాల్గు సగణములు 9 వ అక్షరము యతి
ప్రాస నియమ మున్నది

స	స	స	స
।।U	।।U	।।U	।।U
నిరవ	ద్యనరే	శ్వరని	త్యనిరం
।।U	।।U	।।U	।।U
తరధ	ర్మమతీ	గుణధా	మజగ
।।U	।।U	।।U	।।U
త్పరిపూ	రితకీ	ర్తివిభా	సివిభా

।।U	।।U	।।U	।।U
కరతే	జన్మపో	త్తమకాం	తినధీ

ఉత్సాహవృత్త లక్షణము –

సాహచర్య పద్మమిత్ర నప్తకంబు గురువును
త్సాహవృత్తమునకే చెల్లు జలజదళ విలోచనా
ఇందు - 7 సూర్య గణములు, 1 గురువు ఉండును
5 వ గణము మొదటి అక్షరము యతి ప్రాస నియమ
మున్నది

గల	గల	గల	గల	గల	గల	గల	గ
UI	UI	UI	UI	UI	UI	UI	U
వర్ణ	నీయ	కీర్తి	వైభ	వాప్ర	భూత	భూతి	ధృ
UI	UI	UI	UI	UI	UI	UI	U
క్ష్మర్ణ	కుండ	లావి	తీర్ణి	కర్ణ	దీర్ఘ	హృద్భ	మి
UI	UI	UI	UI	UI	UI	UI	U
ద్రుర్ణ	యారి	మ్లాన	హారి	దుర్భ	రాన	కార్భ	టీ
UI	UI	UI	UI	UI	UI	UI	U
ఘుర్ణ	మాన	కొండ	పల్లి	కొండ	వీటి	మండ	లా ?

సూర్యగణములు – గలమ్ము, నగణము
ఇంద్రగణములు – నల, నగ, భ, ర, త – గణములు
తరళవృత్త లక్షణము –

ప్రవరరుద్ర విరామయుక్తి నభంబులున్ రనజాగముల్
గవిజనాశ్రయ పొంది యందముగా మహిన్ దరళంబగన్

దీనిలో- న భ ర న జ జ గ గణములు 2వ అక్షరము యతి

న	భ	ర	న	జ	జ	గ
	U	U U	U	U	U	U
అనల	తేజులు	దీర్ఘదే	హులునై	నయట్టి	నతూజు	భవ్
	U	U ∟	⊍	U	⊣ ⊍	U
వినుత	నత్పుత్ర	గోత్రెగ	ఱ్రువ్రవే	వు తంగ	డువేడ్క	తో
	U	U	⊦ ⊥	⊦ ⊍	U	ం U
వినత	గోరెను	పుత్రులన్	భుజవీ	ర్యవ్రంతు	లవ్వారి	క్ం
	U	U U	U	U	U	U
వెనుబ	లాధికు	లైనవా	రిగడీం	దివీరు	అనిద్ద	ఱున్

పంచచామర లక్షణము -

జరల్జరల్జగంబు గూడి సన్నుతిన్ రచింపగా
పరాజితారిధీర వీర పంచచామరంబగున
ఇందు- జ ర జ ర జగ —— గణములుండును

10 వ అక్షరము యతి

U	U U	U	U U	U
పలాశ	డాసిరా	జుపెల్లా	నోరినో	రికీ
U	U ∟	U	U U	U
పాలాన	బెన్బ లా	నలక	పోవని	వుద్ధి	తై

జ	ర	జ	ర	జ	గ
।U।	U।U	।U।	U।U	।U।	U
బలాబ	లాలితో	డణాల	బట్టిబి	ట్టుచుట్టి	నిన్
।U।	U।U	।U।	U।U	।U।	U

మాలిని లక్షణములు -

ననమయయ యుతంబై నాగవిశ్రాంత మై యి
ట్లను పమగణ మాలిన్యాహ్వయంబయ్యె ధాత్రిన్
ఇందు ననమయయ గణములుండును
9 వ అక్షరము యతి ప్రాస నియమము కలదు

న	న	మ	య	య
।।।	।।।	UUU	।UU	।UU
అకుటి	లనయ	మార్గాయా	శ్రీతార్థి	ప్రవర్గా
।।।	।।।	UUU	।UU	।UU
సుకృతి	సరణి	పాంధాశు	ద్ధకీర్తి	ప్రబంధా
।।।	।।।	UUU	।UU	।UU
వకల	జన వి	ధేయా	శా రదా	భా గధేయా
।।।	।।।	UUU	।UU	।UU

కవిరాజ విరాజిత లక్షణము -

క్రమమున నొక్క నకారము నారుజకారములన్ బరగంగ వకారమును నొడంబడి రాక విరాజ విరాజిత మన్నది రామనిభా

ఇందులోన 6 జగణములు వగణము ఉండును (లగ) 8, 14, వ అక్షరములు యతి ప్రాస నియమ మున్నది

న	జ	జ	జ
I I I	I U I	I U I	I U I
చన్నిత	నిముంద	టనాఢ్య	హవిర్భు
జ	జ	జ	లగ
I U I	I U I	I U I	I U
త సౌర	భధూమ	లతాత	తులం
I I I	I U I	I U I	I U I
బెనగి	నమ్రాకు	ల కొమ్మ	లమీద
I U I	I U I	I U I	I U
నపేత	ల తాంత	ములైన	నుబా
I I I	I U I	I U I	I U I
యనిమ	దుపప్ర	కరంబు	లజూచి
I U I	I U I	I U I	I U
జనాధి	పుడంత	నెఱింగె	దపో
I I I	I U I	I U I	I U I
వనమ	దియల్ల	దెదివ్వ	ముసీంద్ర
I U I	I U I	I U I	I U
నివాస	ముదాన	గునంబు	నెడన్

వసంతతిలక లక్షణము –

సారంబుగ తభజజంబు వసంత రాజా
కారావసంత తిలకంబగుగాయుతంబై

ఇందు తభజజగగ గణములుండును
ప్రాసనియమ ముండును

త	భ	జ	జ	గగ
U U	U	U	U	U U
వీరావ	తారసు	కవిస్తు	తనిత్య	ధర్మ
U U	U	U	U	U U
ప్రారాభ	శిషప	రిపాల	నసక్త	రాజా
U U	U	U	U	U U
నారాయ	ణాఖ్యక	రుణార	సపూర్ణ	విర
U U	U	U	U	U U
శ్రీరమ్య	రాజకు	లశేఖ	రవిష్ణు	మూర్తి
U U	U	U	U	U U
మల్లీసు	మమ్ముల	నుమాలి	కలల్లి	నీవో
U U	U	U	U	U U
వల్లీ వి	లాసము	గవాల్జ	డనింపు	కోవే
U U	U	U	U	U U
తల్లీల	జూఒసు	రతంబు	లఖింపు	నిధిపో
U U	U	U	U	U U
సల్లాప	భాషిణి	వసంతు	నిగర్వ	మెంతో

లయగ్రాహి లక్షణము

ఇంబలరగా భజ నసంబులతుదన్ భజనంబులో భకారము

నొండబడలయగ్రాహిన్ బరగ జెప్పగల శంబడి నయట్లుయగణంబు
కృతి మీదున్ మరున్ హితార్థీ

ఇందు - భజననభజననభయ గణములురడును.

9 9 9 - అక్షరములమీద మూడు యతు లుండును

భ	జ	న	న	భ
U I I	I U I	I I U	I I I	U I I
అన్నగ	ముసైజ	ధరప	న్నగప	తిస్రభ
జ	న	న	భ	య
I U I	I I U	I I I	U I I	I U U
లనన్నె	గసికో	టతుద	లన్నెగ	డుకొన్నుల్
U I I	I U I	I I U	I I I I	U I I I
మిన్నగ	లరాయ	రుచిజె	న్నగువి	మానములు
U I I	I U I	I I U	I I I	U
పన్నుగ	డవన్ను	గబ్రభి	న్నగజ	ఘోట
U I I	I U I	I I U	I I I	U I I I
చ్చన్నగ్ర	హ్నా న్నాప	ణ్ణముల్ల	న్నిగని	గధ్యుతిర
U I I	I U I	I I U	I I I	U I I I
విన్నగు	మణిప్ర	కరీము	న్న గరి	మంబే
U I I	I U I	I I I	U I I	I U I
రెన్నగ	లయంగ	లడుల	వల్నెగ	నినంప దల
U I I	I U I	I I U	I I I	U U
మన్నగ	తియొప్పు	బలభి	న్నగళి	తేవ్

వన మయూరము – లక్షణము •

ఉన్నతములైన వన మయూర కృతులోనన్
ఎన్నగ భుజంబులపయిన్ పనగగంబుల్
చెన్నొదవదంతి యతి చెంది యలరారున్
వెన్నుని నుతింతురు వివేకులతి భక్తిన్
ఇందు భ, జ, న, న, గగ గణములుండును
9 వ అక్షరము యతి ప్రాస నియమము కలదు

భ	జ	న	న	గగ
U I I	I U I	I I U	I I I	U U
రాజప	రమేశ	ఫణిరా	జబల	ఘల్లిం
U I I	I U I	I I U	I I I	U U
భోజము	ఖభోజ	ముఖభూ	పవిపు	లాంసో
U I I	I U I	I I U	I I I	U U
త్తేజిత	ధరాభ	రణదీ	క్షితభు	జాని
U I I	U I I	I U I	I I U	U U
ర్వ్యాజభ	యదాజి	విజితా	రిన్నృప	రాజీ

మధ్యాక్కర

లక్షణము –

సురరాజ యుగముతోగూడా సూర్యుతో నొడబడియుండి
సురరాజ యుగముతోగూడి సూర్యుతో నొడబడి మరియు
కరమొప్ప నీ పాట నాఱు గణములు మధ్యాక్కరంబు
విరచింప ప్రావళ్లు నిట్టు వెలయు కవి జనాశ్రయుండు

ఇందు 2 ఇంద్రగణములు 1 సూర్యగణము
మరల 2 ఇంద్రగణములు 1 సూర్యగణము
నాల్గవ గణము మొదటి అక్షరము యతి

నల	భ	గల	ర	ర	న
	U	U	U U	U U	
తడయ	కపుట్టి	న నాడ	తల్లిచే	తండ్రిచే	విడువ

నగ	నల	గల	నల	నల	గల
U		U			U
బడితిని	ప్పుడుపతి	చేత	నువిడువ	బడియెద	నొక్కొ

నల	ద	గల	త	భ	గల
	U	U U	U U	U	U
నుడువులు	వేయు	నింకేల	యిప్పాటి	నోములు	యెల్ల

నగ	నగ	గల	నల	ర	న
U	U	U		U U	
కడగినో	చితినిగా	కేమి	యనుచును	గందెడెం	దమున

నన్నయ ప్రాసిన మధ్యాక్కరలలో 5 వ గణము మొదట అక్షరము యతి యున్నది

ఇంద్ర సూర్య గణములతోనగు పద్యములలో గణవిభజన చేయునపుడు మెలకువగా చేయవలెను మూడక్షరముల గణములు భ ర త లు ఇక నగణము కాని నగణముకాని వచ్చినచో దానికి లఘువును గాని గురువునుగాని కలుపవలెను అప్పుడు నల నగ సలము లేర్పడును సూర్యగణము లన్నప్పుడు గురువుతో ప్రారంభమైన గలమును మూడును లఘువులైన నగణమును విడదీయవలెను

పై పద్యము యొక్కగణవిభజనను పరికించిన మీకు
తేటతెల్లమగును

ఆటవెలది

లక్షణము

ఇనగణత్రయంబు నింద్రద్వయంబును
హంస పంచకంబు నాటవెలది

ఇందులో 1,3, పాదములందు 3 సూర్యగణములు, 2 ఇంద్రగణములు

2, 4 పాదములందు 5 సూర్యగణములు ఉండును

4వ గణము మొదటి అక్షరము యతి యగును

గల	గల	న	భ	భ
U I	U I	I I I	U I I	U I I
ఎట్టి	సాధ్వు	లకును	బుట్టిన	యిండ్లను
గల	గల	న	గల	న
U I	U I	I I I	U I	I I I
బెద్ద	కాల	మునికి	తద్ద	తగదు
న	న	న	నల	భ
I I I	I I I	I I I	I I I I	U I I
పతుల	కడన	యునికి	నతులకు	ధర్మువు
న	గల	న	న	గల
I I I	U I	I I I	I I I	U I
సతుల	కెద్దు	గడయు	బతుల	మ్మావె

ఈ ఇంద్ర సూర్యగణములతో నేర్పరుడు - ఆటవెలది తేటగీతి సీసము ద్విపద మున్నగు పద్యములలో యతిగాని యతి స్థానమున ప్రాస గాని వేయవచ్చును మైత్రి పద్యమున నాల్గు పాదములందును యతి స్థానమున ప్రాస వేయబడినది దీనిని ప్రాస యతి అందురు 1 ట్టి - ట్టి - 2 ద్ద - ద్ద - 3 తు - తు - 4 తు - తు అను నక్షరములు ప్రాస స్థానమున ఉన్నవి కావున ఇట్టి చోట్ల యతి మైత్రి లేదే అని శంకింపరాదు

తేటగీతి

లక్షణము :

సూర్యుడొకడు మీద సురరాజు లిద్దఱు
దినకర ద్వయంబు తేటగీతి

ఇందు నాల్గు పాదములందును - 1 సూర్యగణము
2 ఇంద్రగణములు 2 సూర్యగణములు ఉండును

4వ గణము మొదటి అక్షరము యతి.

గల	త	నల	గల	గల
U	U U	U	U I	U
సర్వ	తీర్థాభి	గమనంబు	సర్వ	వేద
న	నగ	ర	న	గల
	U	U U		U
సమధి	గమమున	త్యంబుతో	సరియు	గావ
న	ర	భ	గల	తల
	U U	U	U	U
యెఱుగు	మెల్ల ధ	ర్మంబుల	కెందు	బెద్ద

గల	త	త	గల	న
U I	U U I	U U I	U I I	I I
యండ్రు	నత్యంబు	ధర్మజ్ఞు	లైన ము	నులు

సీసపద్యము

లక్షణము –

ఇంద్రగణము లాఱు నిన గణంబులు రెండు
పాదపాదములను బరగుచుండు
ఆటవెలదియైన తేటగీతియునైన
జెప్పవలయు మీద సీసములకు

ఇందులో 6 ఇంద్రగణములు, 2 సూర్యగణములు ప్రతి పాదమున ఉండును మొత్తము 8 గణములు కదా, అందు 4 గణములు ఒకలైనుగా వ్రాయుదురు ఎందుకనగా దీనిలో 2 సార్లు యతియుండును 1 3 గణముల మొదటి అక్షరము, 5 - 7 గణముల మొదటి ఱక్షరమునకు యతిమైత్రి యుండును అట్లు రెండుగా వ్రాసిన యతిని కనుగొనుట సులభమగును నాల్గు పాదములైన తర్వాత ఆటవెలది కాని, తేటగీతిగాని చెప్పవలెను దానితో గాని పద్యము పూర్తి కాదు దీనిలో ప్రాస యతియు వాడవచ్చును

ర	సల	ర	సల
U I U	I I U I	U I U	I I U I
చిన్నివె	న్నెలకందు	వెన్నుద	న్నిసుధాబ్ధి
సల	నగ	గల	గల
I I I I	I I I	U U I	U I
బొడమిన	చెలువ	తొ బుట్టు	మాకు

నల	ర	నగ	నల
I I I I	U I U	I I I U	I I U I
రహిపుట్ట	జంత్రగా	త్రములరాల్	గరగించు
నగ	త	గల	గల
I I I U	U U I	U I	U I
విమలగాం	విద్య	మాకు	
ధర్వంబు			
నల	త	నగ	త
I I U I	U U I	I I I U	U U I
ననవిల్తు	శాస్త్రంపు	మినుకులా	వర్తించు
నల	ర	న	గల
I I U I	U I U	I I I	U I
పనివెన్న	తోడబె	ట్టినది	మాకు
నల	ర	నల	త
I I U I	U I U	I I I I	U U I
హయమేధ	రాజసూ	యములన	బేర్వడ్డ
నగ	ర	న	గల
I I I U	U I U	I I I	U I
నవనతం	త్రంబులుం	కువలు	మాకు

కందము

లక్షణము –

కందము త్రిశర గణంబుల
నందును గాభజననల ములటవడి మూటన్

బొందును నలజల నాటిట
నెందుందుద రువుజ గణముండదు బేసిన్

ఇందులో 1,3 పాదములలో 3 గణములును, 2, 4 పాదములందు 5 గణములు వచ్చును ఆ గణములు ''గగ, భ, జ, స, నల''ములే అయి యుండవలెను

ఒకటి + రెండు పాదముల గణములు కలపగా 8 గణములగును కదా, అందు బేసి గణము (1,2,5,7,) జగణము కారాదు తొలవ గణము నలముగాని, జగణము కాని కావలెను 2, 4, పాదములల చివర గురువుండవలెను పాదాదిన గురువున్న గురువు, లఘువున్న లఘువు 4 పాదాదులందు నుండవలెను ప్రాసనియమమున్నది చిన్ని పద్యమైనను ఇన్ని నిబంధనలున్నందుననే ''కందము చెప్పినవాడు కవి'' అన్న సామెత వచ్చినది.

ఇది ఆర్యావృత్తము జాతికి చెందినది ఇందున్న గణములు చతుర్మాత్రా గణములు ఇందు మొదటి పాదమున 12 మాత్రలు, 2వ పాదమున 20 మాత్రలుండును 12 మాత్రలపై యతి అనగా నాల్గవ గణము మొదటి అక్షరము యతి ప్రాస నియమము కలదు

భ	స	నల
U I I	I I U	I I I I
ఉల్లల	దలకా	జలకణ

భ	స	నల	నల	స
U I I	I I U	I I I I	I I I I	I I U
పల్లవి	తకదం	బముకుర	పరిమళ	లహరీ

గగ	నల	భ
U U	I I I I	U I I
హల్లో	హలమద	బంధర

గగ	నల	నల	న	న
U U	I I I I	I I I I	I I U	I I
మల్ల	ధ్వనులెన	గఫినరె	మరుదం	కురముల్

ఇందు 6వ గణము, నలము, నలమునున్ను, పాదాదిన గురువున్నది 2, 4 పాదముల చివర గురువున్నది, 'ల్ల' ప్రాసయున్నది బేసిన జగణము లేదు కాన లక్షణము నరిపోయినది

ద్విపద

ఎలమినూహ్మడింద్ర గణం
బులపై నొక సూర్యగణము పొందించిన న
ల్లి లితముగ ద్విపద లక్షణ
మిల పదములు రెండు ప్రాసమేకము కృష్ణా!

దీనిలో పాదముల - 3 ఇంద్ర గణములు, 1 సూర్యగణము ను రెండేసి పాదముల కొక ప్రాస యుండును అందుకే ద్విపద అని పేరు వచ్చినది మూడవ గణము మొదటి అక్షరము యతి

నగ	ర	ర	న
I I I U	U I U	U I U	I I I
మునులము	త్తాతలై	మ్మాడులో	కములు

నగ	నగ	భ	గల
I I I U	I I I I	I I I	U I
వినుతికె	క్కినత	పో వృద్ధు	లు మీరు
I I U I	I I I I	I I I	U I
మనుజేశ	తిలకుని	మహిత	చారిత్రు
I I U I	I I U I	U I U	I I I
ననురాగ	మిగురోత్త	నానతీ	వలయు

తరువోజ – లక్షణము –

ఇల నింద్రగణంబులు నిను సీతో గూడ నాలుగుగా జేసిన యము
తోడుతను
గలయం గనెనిమిది గణములు రెండు గణములదుద గూడగా
యతి నిల్పి
వెలయంగ పాదము ద్విరచించి యట్లు వేర్వేర నిప్పాటి
వాదికయు యుండ
నలిత పదగతి జనజెప్పుడని యెజాను గాగ విజనాశ్రయుడు
దర్వోజ

దీనిలో 3 ఇంద్ర గణములు, 1 సూర్యగణము, 3 ఇంద్ర, 1 సూర్యగణము పాదమునకెన్మిది గణములు మూడవగణాది, అయిదవ గణాది, 7 వ గణాది ఇట్లు పాదమున మూడు యతులుండును

నల	ర	ర	న
I I I I	U I U	U I U	I I I
అనవర	తవ్రతా	మానఖే	దమున

నగ	నల		
I I I U	I I I I	U I U	U I U
నతికృశం	బగుచున్న	యంగంబు	నందు

స్రగ్విణీవృత్త లక్షణము -

వాగ్వభూవల్ల భావార్ధిరేఫావళుల్
స్రగ్విణీ వృత్త విశ్రాంతి యారింటిపై
ఇందు 4 తగణములుండును 7 వ అక్షరము యతి

ర	ర	ర	ర
U I U	U I U	U I U	U I U
రామమాం	బానుతా	రాజవి	ద్యాధరా
U I U	U I U	U I U	U I U
కామితా	ర్థైక నం	కల్ప క	ల్పద్రుమా
U I U	U I U	U I U	U I U
వేమన	క్షోణిభృ	ద్వీరభ	ద్రేశ్వరా
U I U	U I U	U I U	U I U
స్వామి కా	ర్యాభి ర	క్షాత్రి యా	దక్షిణా

మంజరీ ద్విపద

ద్విపదగణంబులే తెచ్చియన్నిటికి
బ్రానంబులిలడకయె పలుక జాలినను
మూడవ గణమున మొగి విశ్రమముగ
మంజరి యందురు మధుర వాక్కణితి

ఇందు ద్విపదలక్షణమే 3 ఇంద్ర గణములు 1 సూర్యగణము ప్రాస నియమము లేదు మూడవగణము మొదటి అక్షరము యతి

ర	నల	భ	న
U I U	I I U I	U I I	I I I
భక్తిగో	గులపాటి	భైరవు	దలచి
U I U	I U I	I I U	I I I I
నీలమేఘ	శ్యాము ని	జమూర్తి	యయిన
U U I	U I I	U I U	U I
శీలమ్ము	నాయుని	చిత్తమం	దెంచి
U I I	U I I	I I U	I I I I
మాచెర్ల	చెన్నుని	మదిలో	న దలచి

ప్రాసలు

ప్రాసలు 6 రకములు –

1 సుకరప్రాసము, 2 అనుప్రాసము, 3 దుష్కరప్రాసము,
4 అంత్యప్రాసము, 5 ద్విప్రాసము, 6 త్రిప్రాసము

సుకర ప్రాసము –

ప్రాసస్థానమున సుకరమైన అక్షరమున్న సుకరప్రాసము
పరమోపకార ధరణీ
సురగురు సురభూజ వనిత సుందర తరుణీ

స్వరనిభ। నుకరప్రాసము
మరజెప్పగ గృతులల జెల్లు మల్లయరేచా
ఈ పద్యమున 'ర' ప్రాసస్థానమున నున్నది అదే తిరిగి
తిరిగి వాడబడినది కాన నుకరప్రాసము

అనుప్రాసము

విప్రప్రకరముఖప్రీ
తిప్రథమ ప్రభవయ ప్రధీధీప్రవరా
ధీప్రణుత నుప్రసన్నయ
నుప్రాన ప్రవణమీది మనుప్రియ చరితా
ఇందు ప్రాసస్థానమున రేఫయుక్త 'ప' కారమును, 'ధ'
కారమును
పద్యమందెల్ల వాడబడుటచే అనుప్రాసమైనది

దుష్కర ప్రాసము –

దోఃకేలిత మణికటకయు
రఃకలిత రమాభి రామరాజిత నుగుణాం
తఃకరణ ఖండిత తమ శి
తఃకంతుక యనిన దుష్కర ప్రాసమగున్
ఇందు విసర్గ పూర్వక కకారము ప్రాసస్థానమున ఉన్నందున
ఇది దుష్కర ప్రాసమన చెల్లును
న్వఃపురము జేరువారిత
పపాకం బేమొకాని పాతిత ఘెరాం
హఃపుంజాలగుచు మేదే
జఃపుంజము దేజరిల్ల జనుదురుగాదే
ఇందు విసర్గపూర్వక పకారము ప్రాసస్థానమున వాడబడినది

అంత్య ప్రాసము -

అగణిత విభవస్ఫూర్తీ
నిగమాగమ సతత వినుత నిర్మల మూర్తీ
జగదభి రక్షణ వర్తీ
యగునంత్య ప్రాస మిట్లుదంచిత కీర్తీ
ప్రతి పాదాంత్యమున ''ర్తీ'' అను నక్షరము వచ్చినందున
ఇది అంత్యప్రాసము

ద్విప్రాసము -

కంజనయన భవభీతి వి
భంజన శుకశౌనకాది బహుముని చేతో
రంజన ద్వంద్వ ప్రాస మ
నంజను నిప్పాట బల్కినం గృతులందున్
ఇందు ప్రాసస్థానమున రెండేసి అక్షరములు ''ంజన అని
ప్రతిపాదమున ఉన్నవి
భాగవతమున అంత్య ప్రాసములు, ద్విప్రాసలు ఎన్నో ఉన్నవి
లేమా దనుజుల గెలువగ
లేమా నీవేలకడగి లేచితివిటురా
లేమాను మానవేనిన్
లేమా విల్లంది కొనుము లీలన్ గేలన్
కొమ్మాదానవనాథుని
కొమ్మాహవమునకు దొలగె గురువిజయము గై
కొమ్మా మెచ్చితి నిచ్చెద
కొమ్మాభరణములు నీవు కోరిన వెల్లన్

త్రి ప్రాసము -

ప్రాసస్థానమున మూడేసి అక్షరములు వాడబడిన త్రిప్రాసమన బడును
నారాయణానుచరుడగు
నారాయణుడట్లు నరునినమ్మినవానిన్
నారాయణుడైనను దా
నారాయణయనగ జేరె నతులను దుష్టిన్
ఇందు '' రాయణ '' ప్రాస స్థానమున వాడబడినది

అలంకారములు

స్త్రీలకు బంగారు అలంకారముల వలెనే భాషాయోషకు పదగత అలంకారము లెంతో వన్నె దెచ్చును అందు శబ్దగత అలంకారములు కేవలము అక్షరముల ఆవృత్తిచే అందమునీయగా, అర్థచమత్కారముచే అర్థాలంకారములు అందము నిచ్చును

శబ్దాలంకారములు

ఛేకానుప్రాసము : -

'' ఆడరనెడలేక రెండు రెండక్షరంబు
లెనియు నియమంబు ఛేకమౌ, నెట్లుటన్న -
'' హర్షినరిన్సుధా
హర్షునరున్గిరిన్గిరిన్మహోనలున్నలున్రమా
గురున్గురున జయింతువే, దగు న్నృసింహ భూవరా ''

ఇందు ఒకే రకమైన హల్లులు రెండు అవ్యవధానముగా అర్థ భేదము కల్గి వాడబడినది

లాటాను ప్రాసము –

ఒకే స్వరవ్యంజనములు అర్థభేదము లేనివి, తాత్పర్యభేదముతో అవ్యవధానముగా పునరుక్తములైన లాటాను ప్రాస మనబడును

కమలాళు నర్చించు కరములు కరములు

శ్రీనాథు వర్ణించు జిహ్వ జిహ్వ

ఇందు రెండుసార్లు వాడిన 'కరములు' అను పదమునకు చేతులనే అర్థము, కాని అట్టి చేతులే సార్థకమైన చేతులని తాత్పర్యమున భేదమున్నది కాన లాటానుప్రాసమైనది

నృత్యానుప్రాసము –

ఒకటిగాని, రెండుగాని, మూడుగాని అక్షరములు సంఖ్యా నియమము లేకుండ తిరిగి వచ్చిన అది వృత్యనుప్రాస మనబడును

సింహము నిజఖరన ఖర విదారిత హస్తిమస్క-మస్తిష్క-ము కోరును

ఇందు ర, స్త లు తిరిగి వచ్చినవి

ముక్తపదగ్రస్తము –

విడిచిన పదమును గ్రహించి వాడుటను ముక్తపదగ్రస్తమగును
పాదాంత, పాదాది ముక్తపదగ్రస్తము
సుదతీ నూతన మదనా
మదనాగ తురంగ పూర్ణమణిమయ సదనా
సదనా మయగజ రదనా
రదనాగేంద్ర నిభకీర్తి రసనరసింహా!

సింహావలోకన ముక్తపదగ్రస్తము -

మనవేటికి నూతన మా
తన మా యెడ ప్రేమ? తనకు దక్కితి ననుమా!
ననుమానకదయదనరం
దనరంతులు మానినరననతను రమ్మనవే

ఇందు పాదాదినున్న 'మనవే' అన్నది పాదాంతముననను ఉన్నది ఇట్లే తక్కిన - తనమా, నమమా, దనరం - అన్న పదములు గమనింపదగినది

ఇవికాక, ఈ విచిత్ర కవిత్వములో బంధ కవిత్వమని ఉన్నది అనగా కొన్ని కొన్ని ఆకారములలో దాని పద్ధతినిబట్టి ఒకే అక్షరము పలుసార్లు తిరిగివచ్చునట్లు చిత్రముగా పద్యము కూర్చుట

నాగబంధము, పద్మబంధము, చక్రబంధము, పుష్పమాలికా బంధము మున్నగునవి

పుష్పమాలికా బంధమునకు

వందే శ్రీదేవదేవం భజదజ మజరంహీరహారస్ఫురంతం

దీనిలో దే, జ, ర అను నక్షరము మూడుసార్లు వచ్చినవి ఆ రీతిగా ఒక్కొక్క బంధమున కొక్కొక్కరీతి చెప్పబడినది

అదిగాక, ఒకే పద్యములో మరొక పద్యము వచ్చునట్లు చెప్పుట

ఉదా - వృత్త, కంద, గర్భసీసము, అనగా సీసపద్యములో వృత్తము, కందము ఉన్నవి

సీ మహిత విద్వజ్జన మండలీ వినుత సా
హిత్యప్రియంభావుకా త్యుదార
వితత భీమాహవ విక్రమ నము
ద్యద్వైరి నిర్భేదనాభిరామ

వినుత విశ్రణన విభ్రమాపహసితా
నూనామ రక్ష్మారుహా న్నపేంద్ర
వినత భూపాల కవిస్ఫురన్మకుట ర
త్న ద్యోతితాంచ త్పదా మహాత్మ

తే నిరుపమదయా పయోనిధి విరత భరిత
చారుచరిత నిర్మలతర నత్యరుచిర
తరణికులమణి నరసింహ ధరణీరమణ
ఘనతరగుణనిధీ మను జనులు పొగడ

ఇందులో లోపల ఉన్న వృత్తము, కందమును -

చం హిత విద్వజ్జన మండలీ వినుత సాహిత్య ప్రియం భావుకా
తత భీమాహవ విక్రమక్రమ నముద్వద్వైరి నిర్భేదనా
నుత విశ్రాణన విభ్రమా పహసితానూనామ రక్ష్మారుహా
నత భూవాలకవి స్ఫురన్మకుట రత్నద్యోతితాంచత్పదా

కం నిరుపమ దయాపయోనిధి
నిరత భరితచారు చరిత నిర్మల తర స
త్యరుచిరతరణి కులమణి
నరసింహధరణీ రమణ ఘనతరగుణనిధీ

ఇట్లు తమ కవితా కౌశలము ప్రకటమగునట్లు చిత్ర విచిత్రములుగా పద్యములలో సాముగరిడీలు సేయువారు

అర్థాలంకారములు

ఉపమాలంకారము -

రెండు భిన్నమైన వస్తువులకు సమాన ధర్మమును బట్టి పోలికను చెప్పినచో ఉపమాలంకారము

దీనిలో ఉపమానము, ఉపమేయము, వాచకపదము, సామాన్య

ధర్మము అను నాలుగు విభాగములుండును

ఉదా – కాంతా నీ ముఖము చంద్రునివలె ఉన్నది

ఇందులో

ముఖము ఉపమేయము - పోల్చబడు ప్రకృతవస్తువు

చంద్రుడు - ఉపమానము దేనితో పోల్చుచున్నారో అది అప్రకృతము

వలె ఉపమానవాచకము వలె, పోలె, అట్లు, లాగు - ఇట్టి పదములు వాచకపదములు

ఆనందము నిచ్చుట - సామాన్య ధర్మము సమానమైన ధర్మము దీనిని బట్టియే పోలిక చెప్పబడినది

ఇట్లు ఉపమ చెప్పిన ప్రతిచోట ఈ నాల్గు ధర్మములును ఉండును పరీక్షలో వీటిని తప్పక వ్రాయవలెను

ఉత్ప్రేక్షాలంకారము –

ఉత్ప్రేక్ష అనగా ఊహ, సామ్య ధర్మములచే ఒక విధముగాఉన్న దానిని మరొక విధముగా ఊహించుట ఉత్ప్రేక్ష అనబడును

ఉదా రాజా! నీ దానమునకు సిగ్గుపడి కల్పవృక్షము నందనవనమును చేరినది

కల్పవృక్షము నందనవనములో ఉన్నది ఇక్కడ రాజయొక్క దానగుణమును వర్ణించు నుద్దేశ్యముతో నీ దానము కల్పవృక్షము చేయు దానముకన్న గొప్ప కనున, ఆ కల్పవృక్షము సిగ్గుపడి భూలోకమున ఉండలేక స్వర్గమునకు పోయి దాగినది అను భావముతో నిజముగా స్వర్గమున ఉన్నదానికి ఈ కారణమున ఉన్నట్లూహించుట ఉత్ప్రేక్షయగును

ఉదా 2 రాజా! నీకు భయపడియే సూర్యుడు సకాలమున ఉదయించుచున్నాడు

సూర్యుడు ప్రతిదినమును నకాలముననే ఉదయించుచున్నాడు

అందుకు రాజు వలన భయము కారణము కాదు కాని రాజు యొక్క ప్రతాపమును వర్ణించు కవి నీ ప్రతాపము విని, నకాలమున ఉదయించనిచో బాధించునని భయపడి సూర్యుడు సైతము తన విధిని నిర్వహించుచున్నాడనుట ఉత్ప్రేక్ష అగును

తలతును, సంశయింతును, ఇది ఇంతే బహుశః ఇందుకే కావచ్చు ఇత్యాది పదములు ఉత్ప్రేక్షాలంకారముగా పేర్కొనబడినది ఇది 56 రకములుగా సంస్కృతములో చెప్పబడినది కాన మనమిక్కడ వీటి స్వరూపమును స్థూలములుగా తెలిసికొనుచున్నాము కాన ఈ మాత్రము చాలును

రూపకాలంకారము –

పోలికలుకల వస్తువులకు పోలికను చెప్పక, అభేదము చెప్పిన రూపకమగును

ఉదా ముఖచంద్రుడు నవ్వు వెన్నెలను విరియుచుండెను ముఖమనెడి చంద్రుడు నవ్వు అను వెన్నెలలను కాయుచుండెను అని అర్థము దీనినే చంద్రుడు వెన్నెల కాయునట్లుగా ముఖము నవ్వులను చిందించుచుండెనని చెప్పవచ్చును అప్పుడది ఉపమాలంకార మగును అట్లుగాక ముఖమనెడి చంద్రుడు అని అభేదము చెప్పినందున రూపకమైనది

ఉదా 2 రాజసింహము దుష్టమృగములను భయపెట్టుచుం డెను రాజనెడు సింహము దుష్టులనెడి మృగములను భయపడునట్లు చేయుచుండెనని అర్థము

ఇందు సింహము మృగములను భయపెట్టునట్లు రాజు దుష్టులను భయపెట్టుచుండెనన్నది ఉపమాలంకారము ఆ ఉపమను

చెప్పక రాజును సింహము, దుష్టులను మృగములు - అని అభేదము చెప్పుటచే రూపకమైనది

అనన్వయాలంకారము –

ఒకే వస్తువును ఉపమానముగాను ఉపమేయముగాను చెప్పిన యెడల అది అనన్వయము

రాజా! నీ దయకు నీ దయయేసాటి, నీ జయముసాటి-నీ జయము, నీ దానమునకు నీ దానమే సాటి, నీకు నీవే సాటి అని యీ రీతి ఉపమానుపమేయములు ఒకే వస్తువుగా చెప్పినందున ఇది అనన్వయమగును

అతిశయోక్తి –

ఉన్న వస్తువును ఉన్న రూపము కన్న ఎక్కువగాని, తక్కువగాని వర్ణించిన అది అతిశయోక్తి అనబడును

ఉదా వాడు ఈ మధ్య బాగా బలిసి ఏనుగంత అయినాడు

ఎంత బలిసినను ఏనుగంత పెద్దగా కాలేడు కాని అయ్యెనని చెప్పుట అతిశయోక్తి

అళ్లే వాడు రోగముచే చిక్కి చీపురుపుల్లంత అయిపోయెను

ఎంత చిక్కినను చీపురు పుల్లంతగా కాడు కాని బాగా చిక్కెనను భావమును అట్లు చెప్పుట అతిశయోక్తి మనము నిత్యము మాటలలో కూడ ఇట్టివి వాడుచునే ఉందుము

అమ్మో? వాడు దెయ్యము వలె ఉన్నాడు

వాడు చేయెత్తిన నక్షత్రములందును

అబ్బే! వాడు భూమికి జేనెడు

ఇట్ట ప్రయోగములెన్నో నిత్యము మన చెవిన పడుచుండును ఇవన్ని మనకు తెలియక వాడినను, అతిశయోక్తులే

వక్రోక్తి -

ప్రశ్నించిన దానికి సమాధానముగా నిజమేయైనను వంకర సమాధానము (ప్రశ్నించిన వానికి తృప్తి కల్గించని ఇష్టము కాని సమాధానము) చెప్పిన, అది వక్రోక్తి అనబడును

ఉదా - ఈ దారి ఎక్కడికి వెళ్ళును

అబ్బే! ఎప్పుడు ఎక్కడికిని వెళ్ళదు ఇక్కడే ఉండును ప్రశ్న అభిప్రాయము ఈ దారి వెంట వెళ్ళిన ఏ యూరికి వెళ్ళవచ్చును అని అది ఎరిగియే, దానికి తగిన సమాధానము చెప్పక, వంకర సమాధానము చెప్పినాడా పౌరుడు ఇది వక్రోక్తి

స్వభావోక్తి -

ఉన్నదాని నున్నట్లు అందముగా వర్ణించుట స్వభావోక్తి

ఉదా - వసంతకాలమున విరియబూచిన మల్లె పాదలెంతో అందముగా ఉన్నవి

సుందరమైన విషయమును వర్ణించుట ఇందు ఉన్న దానినున్నట్లు చెప్పుటచే స్వభావోక్తియైనది

విరోధాభాసము -

ఒక అర్థమున విరోధము కన్పడినను, మరొక అర్థమున విరోధము లేకున్న అది విరోధాభాసమనబడును

ఉదా - అతడు ఘనశ్యాముడే కాని తెల్లనివాడు

అతని పేరు ఘనశ్యాముడు అంతేకాని నల్లనివాడు కాదు తెల్లని శరీరము కలవాడు తెల్లని వానికి మేఘము వలె నల్లనివాడు అన్నది విరోధము అది పేరు కాని రూపవర్ణన కాదు అని విరోధము తొలగినది కాన విరోధా భాసము

ఉదా - 2 రాజా నీ కత్తి ధారాధరమయ్యును శత్రువులకు అజీవనదమయ్యె ధారాధరము మేఘము, జీవనదము - నీటినిచ్చునది ధారాధరము పదను కలది అజీవనదము ప్రాణము నియ్యనిది కత్తి ధారాధరమేయైనను, జీవనదము కాకున్నది అని విరోధము, పదను కలది కనుక ప్రాణము తీయుచున్నదని ఆ భానము కనుక విరోధాభానము అగుచున్నది

విషమాలంకారము -

విరుద్ధ కార్యోత్పత్తి వర్ణితమైన విషమాలంకారమగును

ఉదా - రాజా! అగ్నివంటి కత్తి నుండి రక్తధారలు పుట్టుచున్నవి అగ్ని నుండి ధారలు పుట్టు విరుద్ధ కార్యము యొక్క ఉత్పత్తి

దృష్టాంతాలంకారము -

రెండు వాక్యములలో సామ్యమును బట్టి సాధర్మ్యము చెప్పిన దృష్టాంతాలంకారమగును

తన శరీరమును వజ్రమునకిచ్చినాడు దధీచి,

తన శరీరమును ఆంధ్రావతరణమునకై అర్పించినాడు పొట్టి శ్రీరాములు

తన శరీరమునర్పించుటలో పొట్టి శ్రీరాములు దధీచి వంటివాడను సాధర్మ్యమును రెండు వాక్యములలో చెప్పుటచే ఇది దృష్టాంతము

శ్లేష అలంకారము -

రెండర్థములు వచ్చునట్లు చెప్పిన శ్లేష అగును

ఇది కేవల ప్రకృతములకు, కేవల అప్రకృతములకు, ప్రకృతా ప్రకృతములకు అను భేదములు కల్గియున్నది

ఇదిగాక సభంగశ్లేష, అభంగశ్లేష మరి రెండు రకములు సభంగశ్లేష అనగా పదముల విఱుపు విడదీయుట వలన కల్గిన రెండర్థములు

అభంగశ్లేష అనగా పదమునకే రెండర్థములు వచ్చుట ఒక కవిగారు ఒకచోటికి వెళ్ళి విస్తరి (భోజనము చేయుటకు) అడిగినారట వారు లేదన్నారట అప్పుడా కవిగారన్నారు మీరు విస్తరిస్తారనుకొన్నాను ఆ యోగము పట్టలేదన్నాడట అనగా మీరు విస్తరి + ఇస్తారు ఆకునిచ్చెదరు

విస్తరిస్తారు అభివృద్ధిలోకి వస్తారు, అను రెండర్థములును ఆ పదమును విరిచినందున వచ్చినవి ఇది సభంగశ్లేష.

అభంగశ్లేష

రాజు కువలయానందకరుడు

రాజు చంద్రుడు, భూపతి

కువలయము కలువ, భూమి

అను అర్థము ఆ పదములకు సహజముగానే ఉన్నవి కాన పదములను విడదీయవలసిన పని లేకపోయినది

చంద్రుడు కలువలకానంద మిచ్చును, భూపతి భూప్రజల కానందము నిచ్చునన్న రెండర్థములు వచ్చినవి

వ్యాజస్తుతి :-

నిందచే స్తుతికాని, స్తుతిచే నిందకాని ద్యోత్యమైన అది వ్యాజస్తుతి అను నలంకారము

రాజా! నీ దానముచే మేరు పర్వతము తరిగిపోయినదా? నీ దానోదకముచే సముద్రము ఇంకిపోయినదా? కొండంత అనగా మేరు పర్వతము బంగారు కొండ దానముగా కొండంత బంగారము చేసినావని, దానము చేయునపుడు వదలిన నీరెంతో సముద్రాలవలె

అయినదని వర్ణించు నుద్దేశ్యముతో, మేరు పర్వతము ఇంకా ఉన్నదని, సముద్రమింకలేదని నిందారోపమున స్తుతించుటచే నిందాస్తుతియైనది

అళ్లే స్తుతిక్రత వింద

ఉదా ఆహాహా! గంగాధరంగారూ! మీరు లేకపోతే ఈ ఊరిలో ఒక్కరు కూడా మంచినీళ్ళు త్రాగలేదు, అన్నంతినలేదు పది మందికి నీరు, అన్నం ప్రసాదిస్తున్నారు మహానుభావులు 'ఓహోహో! గంగాధరంగారు నీరు పోస్తూ అందరిళ్ళకి నీటి నొప్పై చేస్తారు అళ్లే వంటచేసి గృహస్థులకి అన్నం పెట్టే వంట బ్రాహ్మణుడు అ మాట స్తుతినింద లేక వ్యాజస్తుతి - స్తుతివలె కనిపించునది

అర్థాంతరన్యాస అలంకారము –

ప్రకృతమును చెప్పి, దానిని మరొకదానిచే సమర్థించుట అర్థాంతరన్యాసము

1 సామాన్యముచే సామాన్యమును
2 సామాన్యముచే విశేషమును
3 విశేషముచే విశేషమును
4 విశేషముచే సామాన్యమును సమర్థించుట అని నాల్గురకములు

1 సామాన్యముచే సామాన్యమును సమర్థించుట

విద్యార్థులు కృషి చేసిన ఉత్తీర్ణులగుదురు
కృషి చేసిన ఫలితము కల్గును కదా
విద్యార్థి సామాన్యమును కృషి చేసిన వారందరికి ఫలితము ఎల్గుట అను సామాన్యముచే సమర్థించబడినది

2 సామాన్యముచే విశేషమును సమర్థించుట

శ్రీరాముడు సముద్రమునకు వారధి కట్టెను

మహాత్ములకు సాధ్యముకానిది లేదుకదా

శ్రీరాముడు ఒక వ్యక్తిని తెల్పును కనుక విశేషమగును దానిని మహాత్ములను సామాన్యముచే సమర్థించుట ఇందు జరిగినది

వృద్ధుడైన భీష్ముడు మనస్సు చలించినవాడు
వృద్ధుల బుద్ధులు సంచలింపవే

ఇందు భీష్ముడను ఒక వ్యక్తిని చెప్పు విశేషము వృద్ధులబుద్ధులను సామాన్యముచే సమర్థించబడినది

3 విశేషమును విశేషముచే సమర్థించుట –

ప్రహ్లాదుడెన్ని బాధించినను హరినామస్మరణ మానలేదు పల్లమునకేగు నీటిని, ఈప్సితార్థమున స్థిరమైన మనస్సును ఎవడు త్రిప్పగలడు ?

ఇట్లు ప్రహ్లాదుడను విశేషమును మనస్సు, నీరు అను విశేషముచే సమర్థించుట జరిగినది

4 సామాన్యమును విశేషముచే సమర్థించుట –

ఉదా – విమలమైన వాడెచట నున్నను స్వచ్ఛముగానే యుండును

రాజా! నీ కీర్తి కల్లు గేహమున ప్రవేశించినను స్వచ్ఛమైనదే కదా

యథా సంఖ్యము (లేక) క్రమాలంకారము –

కొన్ని విషయములకు యథా క్రమముగా అన్వయించునట్లు చెప్పిన అది యథా సంఖ్యాలంఖారము

రామలక్ష్మణులు సీతోర్మిళలను వివాహమాడిరి

ఇందు రాముడు సీతను, లక్ష్మణుడు ఊర్మిళను అని క్రమాన్వయమున తెలియుచున్నందున క్రమాలంకారము


70043
500 044

మావద్దదొరకుపుస్తకములు

భర్తృహరిసుభాషితములు (సంస్కృతాంధ్ర పద్యతాత్పర్యములతో)		25-00
సుమతీశతకము (టీకాతాత్పర్యముతో)		4-00
వేమనశతకము	టీకాతాత్పర్యముతో	4-00
శ్రీకృష్ణశతకము	,,	4-00
దాశరథీశతకము	,,	6-00
భాస్కరశతకము	,,	6-00
శ్రీకాళహస్తీశ్వరశతకము	,,	8-00
నరసింహశతకము	,,	8-00
తెలుగునిఘంటువు	కంభంపాటిరామ	15-00
తెలుగువ్యాకరణము	గోపాలకృష్ణమూర్తి ,,	10-00
గజేంద్రమోక్షము	బమ్మెరపోతన	8-00
రుక్మిణీకళ్యాణము	టీకాతాత్పర్యంతో	8-00
నీతిచంద్రిక	చిన్నయసూరి	15-00
పలావ్ కుర్మావంటకాలు	బి.లక్ష్మీ పసన్నం.	20-00

మీకు కావలసిన పుస్తకములవెల M.O. పంపితే పోస్టు ఖర్చులకు V.P.P పెట్టి పంపుతాము.

శ్రీశైలజాపబ్లికేషన్స
ఏలూరురోడ్, విజయవాడ-2